

12వ పేజీలో..

## యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో
# భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 15, సెప్టెంబర్ 2025 16 పేజీలు




2 లో..

స్వయం సహాయక సంఘాల బలోపేతానికి, మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు ప్రభుత్వము పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. మహిళా సాధికారతకై ప్రభుత్వము ఎన్నో చర్యలు తీసుకుంటుంది. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు వివిధ పథకాల కింద రుణ సౌకర్యం కల్పిస్తుంది. మహిళలు పొదుపు పాటిస్తూ ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారు. ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా ప్రభుత్వము మధ్యాహ్న భోజన పథక నిర్వహణ, విద్యార్థులకు యూనిఫాం కుట్టించడము, చాక్ పీస్ ల , కొవ్వొత్తుల తయారీ పాఠశాలల్లో కూరగాయలు, సరుకులు తదితర టెండర్లు కూడా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వము అప్పగిస్తుంది. దీంతో వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. చౌక ధర దుకాణాలు కూడా మహిళలకు కేటాయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన మహిళలు రుణాలు పొందాలంటే ఉద్యమ్ ఆధార్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి. మున్సిపాలిటీల పరిధిలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పనిసరిగా ఉద్యమ్ ఆధార్ నమోదు చేయించుకోవాలని నిబంధనలు విధించారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

## రుణాలకు ఉద్యమ్ ఆధార్..
# నమోదు

**పకడ్బందీగా అమలు చేస్తున్న బ్యాంకులు**

**పట్టణాల్లో ఉండే సంఘాలకు నమోదు తప్పనిసరి**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) పరిధిలో స్వయం సహాయక సంఘాలు రుణం పొందాలంటే సభ్యులంతా ఆధార్ నమోదు తప్పనిసరి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు, నల్లగొండ జిల్లాలో 8, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. బ్యాంకులు సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు పకడ్బందీగా ఉద్యమ్ ఆధార్ నమోదు చేస్తున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం చిన్న తరహా వ్యాపారాలు సాగించే వారంతా బ్యాంకు రుణాలు విధిగా తీసుకోవాలని ఆర్బిఐ నిబంధనలు జారీచేసినప్పటికీ పకడ్బందీగా అమలు జరగలేదు. ఇటీవల కాలంలో

2వ పేజీలో..


2 లో..

## శ్రీశైలం ప్రాజెక్టు నుండి సాగర్‌కు
# భారీగా వరద ఉధృతి

**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో.2,74,007.క్యూసెక్కులు.**

**ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా.2,23,564.వేల క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల**

**ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 589.70 అడుగులు**

నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 14

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా వరద ఉధృతి కొనసాగుతుంది, శనివారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 7 క్రస్ట్ గేట్లను తెరిసి,నీటిని సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 2,74,007, క్యూసెక్కుల వరద నీరు భారీగా వచ్చి

## దొడ్డు బియ్యం..
# ఎలుకల పాలు

**ముక్కిపోతున్న రేషన్ బియ్యం**

**ప్రభుత్వ నుంచి ఆదేశాలు రాలేదంటున్న అధికారులు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 13.54 కోట్ల దొడ్డుబియ్యం**

**ఐదు నెలలుగా రేషన్ షాపుల్లోనే నిల్వలు**

భువనగిరి, ప్రభాతవార్త

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రేషన్ దుకాణాల్లో ఐదు నెలలుగా నిలువలుగా ఉన్న దొడ్డు బియ్యం ఇప్పుడు వృథా అవుతోంది. 13.54 కోట్ల రూపాయల


2 లో..

## రుణాలకు ఉద్యమ్ ఆధార్ నమోదు

**(మొదటి పేజీ తరువాయి..)**

పట్టణాల్లో ఉండే స్వయం సహాయక సంఘాల కు లింకేజీ తప్పనిసరి చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే బ్యాంకులు ఈ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. సంఘాలలోని సభ్యులంతా బ్యాంకులకు వెళ్లి ఉద్యమ్ ఆధార్ నమోదు చేసుకుంటున్నారు. నమోదు కాగానే వెంటనే 50వేల రూపాయలు రుణం తీసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. రుణం తీసుకున్న తర్వాత ప్రతినెల రూ.2,500 తిరిగి చెల్లించాలి. చిన్న తరహా పరిశ్రమలు స్థాపించేవారు కనీసం లక్ష రూపాయల నుంచి 20 లక్షల వరకు రుణం తీసుకోవచ్చు. ఈ అవకాశాన్ని కల్పించారు. ఈ రుణాన్ని సొంత అవసరాలకు వినియోగించుకోకుండా సద్వినియోగం చేసుకునేలా కొత్త విధానము అమలుకు ప్రభుత్వము నాంది పలికింది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాలను పరిశీలిస్తే లక్షల సంఖ్యలో సభ్యులు ఉన్నారు. నల్లగొండ జిల్లాలోని 33 మండలాల్లో 36,653 స్వయం సహాయక సంఘాలు ఉండగా వాటిల్లో 3,66,532 మంది సభ్యులు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 17,717 స్వయం సహాయక సంఘాలు ఉండగా వాటిల్లో 1,85,073 మంది సభ్యులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న 17 మండలాల్లో 15,148 స్వయం సహాయక సంఘాలు ఉండగా వాటిల్లో 1,58,501 మంది సభ్యులు ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 19 మున్సిపాలిటీల్లో స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం తీసుకున్న మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. పట్టణాల పరిధిలోని సంఘాల్లో సభ్యులైన మహిళలంతా ఆధార్ నమోదు చేయించుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఉద్యమ ఆధార్ కార్డు తీసుకోవాలంటే ఆధార్ మనకు ఖాతాతో పాటు పాన్ కార్డు ఉండాలి. ఆధార్ కు పాన్ కార్డు అనుసంధానం చేస్తారు. వ్యాపార నిమిత్తం రుణం తీసుకుంటే ట్రేడ్ లైసెన్స్ అధికారుల నుంచి ధ్రువపత్రాలు పొందాలి. పాన్ , ఆధార్లో తప్పులు ఉండకూడదు. వీటితో దరఖాస్తు చేస్తే ఉద్యమ్ ఆధార్ కార్డు వస్తుంది. జిల్లాల్లో ఎంతోమందికి పాన్ ఉన్న ఆధార్ తో అనుసంధానం చేయలేదు. ఈ ప్రక్రియ చేసుకోవాలంటే కనీసం 15 రోజుల పాటు సమయం తీసుకుంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు జారీ కాగానే ప్రక్రియను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 15 స్వయం సహాయక సంఘాలు ఉండగా 354 మంది సభ్యులు ఉన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 15 స్వయం సహాయక సంఘాల్లో 393 మంది సభ్యులు ఉన్నారు. హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో 37 స్వయం సహాయక సంఘాలు ఉండగా వాటిల్లో 766 మంది సభ్యులు ఉన్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలో 53 సంఘాలు ఉండగా 1468 మంది సభ్యులు ఉన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో 98 సంఘాలు ఉండగా 2,505 మంది సభ్యులు ఉన్నారు. నల్గొండ జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీల పరిధిలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో వేల సంఖ్యలో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరిన మహిళలు ఉన్నారు. వారు కూడా రుణాలు పొందేందుకు ఉద్యమ్ ఆధార్ నమోదు చేయించుకునే పనిలో నిమగ్నమయ్యారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వము వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

## దొడ్డు బియ్యం ఎలుకల పాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

విలువైన బియ్యం గోదాంలలో పేరుకుపోయి ఎలుకల పాలు అవుతుండటంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 2122 రేషన్ షాపులు పరిధిలో సన్న బియ్యం పంపిణీ కాకముందు 1008 829 రేషన్ కార్డుల లబ్ధిదారులకు 175 70 855 క్వింటాల బియ్యాన్ని ప్రతినెలా పంపిణీ జరిగేది. ఏప్రిల్ మొదటి వారం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంపన్నులు తినే సన్న బియ్యాన్ని సామాన్యులు తినేలా అడుగులు వేసింది. ప్రతి లబ్ధిదారునికి ప్రతి నెల 6 కిలోల బియ్యం చొప్పున సన్న బియ్యాన్ని పంపిణీ చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. సన్న బియ్యం పంపిటికి ముందు రేషన్ షాపుల్లో కోట్ల విలువ చేసే దొడ్డు బియ్యం పంపిణీ చేయకుండానే నిలువలు పేరుకుపోయాయి ముచ్చటగా ఐదు నెలలు గడిచిపోతున్న వాటిని పట్టించుకునే నాధుడే కరవడంతో అవి రేషన్ షాపులో ముక్కిపోతూ ఎలుకల పాలవుతున్నాయి .రేషన్ షాపుల్లో సరఫరా చేసిన బియ్యం ప్రజలకు పంపిణీ చేయకుండా గోదాంలలోనే నిలిపి వేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గోదాంలలో తగిన రక్షణ చర్యలు లేకపోవడంతో ముక్కిపోతున్న బియ్యం, ఎలుకల కారణంగా వృథా అవుతోందని తెలుస్తోంది.

**రేషన్ షాపుల్లో పేరుకుపోయిన దొడ్డు బియ్యం నిల్వలు...**

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 37 624 క్వింటాల దొడ్డు బియ్యం నిల్వలు రేషన్ షాపుల్లో పేరుకుపోయాయి అధికారులు అంచనా వేశారు ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు గోదాంలో 40.5 6 9 భువనగిరి పాయింట్ లో 13.70 చౌటుప్పల్ గోదాంలో 16.909లో 104.12 సున్నాలు రామన్నపేటలో 10.150 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం నిల్వలు పేర్కపోయినట్లు తెలుస్తుంది. లబ్ధిదారులకు చేరాల్సి న బియ్యాన్ని దొడ్డి దారిన బ్లాక్ మార్కెట్లకు తరలిస్తూ పట్టుబడిన బియ్యం సైతం సుమారుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 223.682 క్వింటాలు బియ్యం గోదాముల్లో పేరుకుపోయి నిల్వ ఉన్నట్లు తెలుస్తుంది. అదే రేషన్ షాపుల్లో నల్లగొండ జిల్లాలో 3.43 కోట్ల విలువచేసే 9540క్వింటాలు, అదే సూర్యాపేట జిల్లాలో 4.35 కోట్ల విలువ చేసే 12084 క్వింటాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 5.76 కోట్ల విలువ చేస్తే 16020 క్వింటాల దొడ్డిబియ్యం నిల్వ ఉన్నట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఆరా కోరా సౌకర్యాలు కలిగిన అద్దె భవనాల్లో రేషన్ షాపులు నిర్వహిస్తున్న రేషన్ డీలర్లకు దొడ్డిబియ్యం తరలింపు నోచుకోక పోవడంతో వాటిని కాపాడడానికి పడరాని ప్లాట్లు పడుతున్నారు. కొన్ని వేషాలు షాపుల్లో దొడ్డి బియ్యం మొక్కిపోవడంతో పాటు వాటికి పురుగులు పట్టి ఎలుకల పాలవుతున్నాయి.ప్రభుత్వం నుంచి ఇంకా ఆదేశాలు రాలేదని అనే పేరుతో అధికారులు వాటిని రేషన్ షాపుల నుంచి దిగుమతి చేసుకోవడం లేదన్నట్లు తెలుస్తుంది.

**గోదాం నిర్వాహకుల హెచ్చరికలు..**

ఆహార ధాన్యం నిల్వలు ఇలాగే కొనసాగితే, బియ్యం నాణ్యత పూర్తిగా దెబ్బతిని ఆహారానికి తినరాకుండా మారే ప్రమాదం ఉందని సివిల్ సప్లై బియ్యాన్ని పంపిణీ చేసే గోద్నా ఇంచార్జి లు ఇప్పటికే హెచ్చరించినట్లు సమాచారం.నిల్వలో ఉన్న బియ్యాన్ని వెంటనే రేషన్ షాపుల , గోదాముల నుంచి ఖాళీ చేయాలని, నాణ్యత తనిఖీలు చేసి, వృథా కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు నుండి సాగర్‌కు భారీగా వరద ఉధృతి

**(మొదటి పేజీ తరువాయి..)**

చేరుతుంది, శనివారం సాగర్ ప్రాజెక్టు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసిన అధికారులు, ఇందులో 24 గేట్లు ఐదు అడుగులు,రెండు గేట్లు పది అడుగుల ద్వారా 2,23,564 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 589.70 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 311.1486, టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019, క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 6,325,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 32,399, క్యూసెక్కులు ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400,క్యూసెక్కులుఎల్పీ నుంచి 300 క్యూసెక్కుల నీరు దిగుబకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో 2,74,007 క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.

## తెలంగాణ సాయుధ పోరాటం - ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 14ః ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి అని, ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వతంత్ర భారత దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణా సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని 17వ వార్డు న్యూ గొల్లగూడెంలో జరిగిన సద్దస్సు కు అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జమీందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటమని ఇలాంటి మహత్తర పోరాటాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్ హైజాక్ చేసేప్రయత్నాలు చేస్తోందని, ఈ పోరాటంలో బీజేపీడి, ఆర్ఎస్ఎస్, భజరంగ్ వంట సంస్థల పాత్ర శూన్యమని అన్నారు. పోరాట చరిత్రని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, అమరవీరుల స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, సాయుధ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని అయన డిమాండ్ చేశారు. సదస్సులో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, మాజీ కౌన్సిలర్ కళ్యాణి, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, పురుషోత్తం, దుర్గ, అమన్, పుష్పలత పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, సెప్టెంబర్14, ప్రభాత వార్త :**

జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్!!బిజీఎన్ఆర్ కళాశాలలో ఇట్టి పరీక్షలు చేపట్టినట్లు అన్నారు.ఉదయం సెషన్ లో చేపట్టిన థియరీ పరీక్షకు 129 మంది అభ్యర్థులకు గాను 128 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఒకరు గైర్హాజరు అయినట్లు, మధ్యాహ్నం నిర్వహించిన ప్లాటింగ్ పరీక్షకు 205 మంది అభ్యర్థులకు గాను 202 మంది హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, సిపిఓ ఏ. శ్రీనివాస్ లు చేపట్టారని కలెక్టర్ అన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4625 కేసులు పరిస్కారం

**పోలీస్ కమిషనర్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 4625 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 52 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 4625 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు 712, ఈ పెట్టి కేసులు 775, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు 2972, మైనర్ డ్రైవర్ కేసులు8, సైబర్ కేసులు 158 పరిష్కరించడం ద్వారా 52,11,246 రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షి దారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశంలోని అన్ని గనుల్లో ప్రమాదశాత్తు మరణాలకు రూ.25 లక్షలకు ఎక్స్‌గ్రేషియా పెంపు

**- బిఎంఎస్ జాతీయ నాయకుడు, కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి కృషి ఫలితం**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 14ःప్రభాతవార్త:**

కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన 2024 డిసెంబర్ 17న న్యూఢిల్లీలో నిర్వహించబడిన బొగ్గు గనుల భద్రతపై స్టాండింగ్ కమిటీ 49వ సమావేశంలో, భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ప్రతినిధి కె. లక్ష్మారెడ్డి పలు ముఖ్య సూచనలు చేశారు.బొగ్గు తవ్వకం సహజంగానే ప్రమాదకరమైందని, బొగ్గు ఉత్పత్తి ప్రతి సంవత్సరం పెరుగుతున్న కొద్దీ కార్మికులలో ఆందోళన మరియు ఒత్తిడి మరింతగా పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా సమగ్ర స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక భద్రతా ప్రణాళికలు రూపొందించాలి అని ఆయన సూచించారు. అలాగే, గనుల్లో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సరైన మద్దతు అందించడానికి ప్రస్తుతం ఉన్న ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని 15 లక్షల నుండి 50 లక్షల వరకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా అన్ని బొగ్గు కంపెనీలలో పరిహార విధానాలు ఒకే మాదిరిగా వర్తింప చేయాలని కూడా కోరారు. ఉదాహరణకు - ఎన్ఎల్‌సీఐఎల్ ప్రమాదంలో మరణించిన 3 మంది ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం కూడా ఇవ్వబడలేదు. ఎస్‌సీసీఎల్ మాత్రం కేవలం 10 లక్షలు మాత్రమే అందించారు. ఇలాంటి అసమానతలు తొలగించాల్సి న అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ నిరంతర పోరాట ఫలితంగానే, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని 15 లక్షల నుండి 25 లక్షలకు పెంచినందుకు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం హర్షం వ్యక్తం చేస్తోంది. అదే విధంగా ఈ పెంపు సింగరేణి లో కూడా తక్షణమే అమలు చేయాలని.. సింగరేణి కాల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్ చేస్తోంది . అంతేకాదు, కార్పొరేట్ బ్యాంక్ ఖాతా కలిగిన ప్రతి ఉద్యోగికి ఉచితంగా ఒక కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని కోల్ ఇండియాలో అమలు చేయించడం కూడా అఖిల భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్ - బీఎంఎస్) చేసిన దీర్ఘకాల పోరాటానికి లభించిన సత్ఫలితమేనని ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ - కార్యదర్శి, టి.ఎస్. పవన్ కుమార్ - స్టాండింగ్ కమిటీ సభ్యులు, యాదగిరి సత్తయ్య - అధ్యక్షులు, అప్పాని శ్రీనివాస్-వర్కింగ్ ప్రెసిడెంట్,యాతపతి సారంగపాణి-ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

# యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీ పదవ వార్డు లోని యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షునిగా సిలివేరు శేఖర్, నూతన అధ్యక్షునిగా ఐలాపురం నరేష్, ఉపాధ్యక్షునిగా ఎస్.కె ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శిగా మద్ది మధు, కార్యనిర్వహణ అధ్యక్షుడుగా గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శిగా చింతపల్లి ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా గూడ సాయికిరణ్, కోశాధికారులుగా సిలివేరు పరమేష్, బొడ్డుపల్లి శ్రీను, బెల్లం నవీన్, బొడ్డుపల్లి ఉపేందర్, గూడ శ్రీకాంత్, గణేష్, వరప్రసాద్, గౌరవ సలహాదారులుగా బెల్లం క్రాంతి కుమార్, నిమ్మనగోటి శ్రీనివాసు, ఆవుల మహేష్, ఏరుకొండ వెంకన్న, సిలివేరు వెంకన్న, సాయినోజు శివ యదాసు నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ యువశక్తి యువజన సంఘం అభివృద్ధికి కోసం ప్రతి సభ్యులందరి సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# పుస్తక పఠనం అలవాటుగా మారితే నేటి బాలలే భవిష్యత్తు మేధావులుగా ఎదుగుతారు

ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 14



ప్రాథమికోన్నత పాఠశాల చందంపల్లి పూర్వ విద్యార్థి వీపూరి శ్రీకాంత్ డిప్యూటీ డైరెక్టర్ సెన్సస్ ఆపరేషన్స్, కోఠి, హైదరాబాద్ పాఠశాల గ్రంథాలయానికి 20 కథలు, సైన్స్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో పుస్తక పఠనం అలవాటుగా మారితే భవిష్యత్తులో ఉన్నత విద్యలో రాణించడంతో పాటు దేశానికి అవసరమైన మేధావులుగా ఎదుగుతారని వారు అన్నారు. పిల్లలకు కావలసిన పాఠ్యపుస్తకములు, నోటుబుక్కులు, వారికి కావలసిన ఏమైనా ఉంటే వారికి ఆర్థిక సాయం చేస్తామని అన్నారు. పిల్లలు చదువుకొని ఎంతో ప్రయోజకులు కావాలని ఆశీర్వదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనుకుంట్ల నవీన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం... నేడు గవర్నర్ రాక...

అన్ని ఏర్పాట్లు పూర్తి



**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 14** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. స్నాతకోత్సవం లో భాగంగా 22 మంది పిహెచ్డి పరిశోధకులకు, 53 పీజీ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ఇవ్వనున్నారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ కులపతి జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు అందించనున్నారు. ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ఆచార్య బిఎస్ మూర్తి స్నాతకోపన్యాసం ఇవ్వనున్నారు. ఈ స్నాతకోత్సవం ద్వారా డిగ్రీ మరియు పీజీ, బీఈడీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కులపతి అధికారికంగా అనుమతినివ్వనున్నారు. కార్యక్రమ ఏర్పాట్లను ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, సి ఓ ఈ డా.జి ఉపేందర్ రెడ్డి తదితర అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పెన్నిధి

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 14



గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఒక వరం లాంటిది, ఇది నిజంగా పేదల పెన్నిధి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని ఏపి లింగోటం గ్రామానికి చెందిన పంజాల శృతి కి 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసి మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహకార మందుతున్నందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చెరువుగట్టు దేవాలయ డైరెక్టర్ గద్దం పశుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైరెడ్డి రాం గోపాల్ రెడ్డి, మేడ బోయిన అంజయ్య, ఒరుగంటి మహేష్, డెంకెని చంద్ర శేఖర్, ఈటబోయిన మహేష్, మేడబోయిన మల్లేష్, పంజాల శివ, గంధమల్ల రాజేష్, యూత్ లీడర్ మెడబోయిన కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలుని సన్నిధిలో సుదర్శన హోమం

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 14




మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపులాయిపల్లి గుట్టపై నెలకొని ఉన్న శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఆదివారం రోహిణి నక్షత్రం పురస్కరించుకొని స్వామివారి మహా మండపంలో శ్రీ సుదర్శన హవనమును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి, కార్యనిర్వహణ అధికారి చిట్టేడి వెంకట్ రెడ్డి, తీగల యాదగిరి రావు చంద్రకళ, దేవేందర్ గౌడ్ సుజాత, దేప విజయభాస్కర్ రెడ్డి నిర్మలాదేవి, అంజయ్య మల్లేశ్వరి, అనంతా చారి గీత, శ్రీమన్నారాయణ రమాదేవి దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిపాల్ ని కలిసిన డీఎస్సీ ఎస్జీటీ స్పోర్ట్స్ కోట అభ్యర్థులు

ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 14



నల్గొండ జిల్లా కేంద్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని డీఎస్సీ, ఎస్జీటీ, స్పోర్ట్స్, కోట అభ్యర్థులు కలిసి వారి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ స్పోర్ట్స్ కోట అభ్యర్థుల మీ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకువెళ్లి కచ్చితంగా పరిష్కరిస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్, వీరమల్ల శ్రీనివాస్, ఇతర స్పోర్ట్స్ కోట టీచర్స్ అభ్యర్థుల నాయకుడు రాచకొండ రమేష్, విజయ్, నీలిమ, వెంకటేష్ తదితరులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విన్నవించుకున్నారు.

## నేరాలు-దారుణాలు

# ఉదయ సముద్రంలో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14 :





నల్లగొండ పట్టణ సమీపంలోని పానగలు ఉదయ సముద్రంలో చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు గల్లంతయి మరణించినట్లు వన్ టౌన్ ఎస్ఐ యగ్ర సైదులు తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం.. మదుగుల పల్లి మండలం గజలాపురం గ్రామానికి చెందిన మత్స్య కార్మికుడు పెద్ద దేవులపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుడైన సింగం యాదగిరి(37) ప్రస్తుతం నల్లగొండలోని బిటిఎస్ లో నివాసం ఉంటున్నాడు. ఇతను శనివారం తన కొడుకు సింగం వరుణ్ తో కలిసి పానగల్ ఉదయ సముద్రం కట్ట వద్దకు వెళ్లి కట్టపై తన కొడుకు వరుణ్ తేజ్ ను కూర్చోబెట్టి చాపలు పట్టుటకు వల తీసుకొని చెరువులో తెప్పపై ఉదయ సముద్రంలోకి వెళ్ళగా ఒక్కసారిగా వాతావరణం మబ్బులు కమ్మి బలమైన ఈదురు గాలులు వీచి వర్షం కురుస్తుండగా గాలికి సింగం యాదగిరి చెప్ప ప్రమాదవశాత్తు తలకిందులై తిరగబడి చెరువులో మునగడం వలన గల్లంతై నీటిలో పడిపోయాడు చుట్టుపక్కల ఉన్న ఎంత వెతికినా దొరకకపోవడంతో ద పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు జాలర్లు అని పెట్టి వెతికించారు ఆదివారం సింగం యాదగిరి శవం పోలీసులు కనుక్కొని శవాన్ని బయటకు తీశారు. భార్య సింగం సత్యవతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ చేసిన వ్యక్తిపై కేసు

రాజాపేట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామంలో ఆదివారం మూడవత్ రవీందర్ అనే వ్యక్తి ఇంట్ల 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉండగా, పోలీస్ స్టేషన్ కు తరలించి ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

రాజాపేట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

రాజపేట మండలం పుట్టగూడెం శివారులో ఆదివారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఎస్సై అనిల్ కుమార్ పట్టుకొని కేసు నమోదు చేశారు.

# నల్గొండ జిల్లా ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

నల్లగొండ, ప్రభాతవార్త సెప్టెంబరు 14 :

నల్లగొండ జిల్లా కేంద్రంలో బోయవాడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణం నందు ఫోరమ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 2025 27 సంవత్సర కాలానికి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఏశమల్ల నాగయ్య(ఉరుమడ్ల, జీహెచ్ఎం), ప్రధాన కార్యదర్శి బేతి శ్రీనివాస్ రెడ్డి (జడ్పీహెచ్ఎస్, దోరేపల్లి), కోశాధికారులు శ్రీ తేలు చంద్రశేఖర్.పి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కారింగు సైదులు, ఏ. వాణి, వట్టే రాములు, కార్యదర్శులుగా జానకి సత్యవతి, డేవిడ్, శ్రీనివాస్, శ్యామ్ సుందర్ రెడ్డి, కొండయ్య, మురహరి, సాయిలు, గౌరవ అధ్యక్షులు నరసింహులను ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం అధ్యక్షులు ఏశమల్ల నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విద్యలో ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా పాఠశాల స్థాయిలో తగిన ప్రాతినిధ్యం లేదని, ఆ స్థాయిలో ప్రాతినిధ్యం కోసం, విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ అభివృద్ధి చేయడానికి అనువైన కార్యక్రమాలు చేపడతామని, అలాగే తల్లిదండ్రులు మరియు సమాజంలో శాస్త్రీయ ఆలోచన పెంపొందించే విధంగా అనేక కార్యక్రమాలు ఈ ఫోరం ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు జీహెచ్ఎంలు టీ. బ్రహ్మచారి, అశోక్ రెడ్డి, మరియు టీ. నరసింహ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.

## పేద విద్యార్థులకు రెండు లక్షల స్కాలర్షిప్పుల పంపిణీ

### కోదాడ అవోపా సేవలు అభినందనీయం

### అవోపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్

**కోదాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

కోదాడ ఆవోపా చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర అవోపా అధ్యక్షుడు మలిపెద్ది శంకర్,సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు పేర్కొన్నారు.అవోపా కోదాడ 21వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక గుడి గుంట్ల అప్పయ్య ఫంక్షన్హాల్ లో జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.అన్ని దానాలకెల్లా విద్యాదానం గొప్పదన్నారు.కోదాడ అవోపా వారు పేద ఆర్యవైశ్య విద్యార్థులకు రెండు లక్షలరూపాయల స్కాలర్షిప్లను, వైశ్య వృద్ధ మహిళలకు పెన్షన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. విద్యానిధి కోసం సుమారు 20 లక్షల నిధిని ఏర్పాటు చేయటం గొప్ప విషయమన్నారు.ఆర్యవైశ్యులలో మెరిట్ కలిగిన పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రతి ఆర్యవైశ్యుడు ముందుకు రావాలన్నారు.ఆర్య వైశ్యులు రాజకీయంగా ముందడుగు వేస్తూ ఇతర సామాజిక వర్గాల తో పాటు ప్రత్యేకంగా ఆర్యవైశ్యుల కోసం ఎక్కువగా కృషి చేసే అవకాశం ఉంటుందన్నారు.రాజకీయాలలో చురుకుగా ఉండే ఆర్యవైశ్యులను ఆర్యవైశ్యులందరూ పార్టీల కతీతంగా ప్రోత్సహించాలన్నారు.ఆర్థిక సహాయాన్ని అందిపుచ్చుకొని ఆర్థికఅభివృద్ధి సాధించినవారు తిరిగి పేద ఆర్యవైశ్య విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.అవోపా విద్యా నిధికి సహకరించిన దాతలను ఘనంగా సత్కరించారు.అదేవిధంగా నూతనంగా పదవులుపొందిన వారిని,పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సత్కరించారు.ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మహిళా మణులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహించారు.అనంతరం చిన్నారు లు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అవోపా కోదాడ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్,కోదాడ ఆవోపా వ్యవస్థాపకులు గోళ్ళ చంద్రయ్య,అవోపా రాష్ట్ర బాధ్యులు కట్టా రవికుమార్,రఘు వంశీ, ఇరుకుల్ల చెన్నకేశవరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి కందిబండ వెంకటేశ్వరరావు,చారుగుండ్ల రాజశేఖర్, మాశెట్టి అనంత రాములు,పోతుగంటి అభిరాం,పైడిమర్రి నారాయణరావు, తూములూరి జనార్ధన్,ఓరుగంటి శ్రీనివాసరావు,కొండ్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న అలుగు తో ఇక్కట్లు

**నడిగూడెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

వర్షాలకు మండల కేంద్రమైన నడిగూడెంలో ప్రధాన రహదారిపై ఉన్న చెరువు అలుగు దెబ్బ తినడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. భారీ వర్షాలకు చౌదరి చెరువు నుండి వారం రోజులపాటు అలుగు పోసింది. దీంతో అలుగులో పలుచోట్ల గుంటలు పడ్డాయి.మరమ్మతులు జరిపించడంలో అధికారులు జాప్యం చేస్తుండడంతో ఇబ్బందులు కలుగుతున్నాయి. నిత్యం ఈ అలుగు గుండా పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రామచంద్రపురం నుండి బరాకత్ గూడెం వరకు రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో భారీ లోడ్లతో టిప్పర్లు ప్రయాణిస్తున్నాయి. అలుగు దెబ్బ తినడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అదేవిధంగా నడిగూడెం గ్రామపంచాయతీ మూల తిరుగుడు వద్ద ప్రధాన రహదారిపై పలుచోట్ల పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి.వర్షం కురవగానే నీరు నిల్వ ఉంటుంది.వాహనాలు గుంటల మీదుగా ప్రయాణిస్తుండడంతో మరింత పెద్దవిగా తయారవుతున్నాయి.ఈ క్రమంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. తెలియనివారు రాత్రివేళల్లో గుంతల్లో పడిపోతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.గతంలో మరమ్మతులు జరిపినప్పటికీ తిరిగి వర్షాలకు యథాస్థితికి చేరింది.మరమ్మతులు జరిపించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.అదేవిధంగా నడిగూడెం గ్రామ వెలుపల ప్రధాన రహదారిపై బ్రిడ్జి నిర్మాణము కొనసాగుతుంది.నిర్మాణంలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది.భారీ వాహనాలు వెళ్లడం లేదు.చిన్న వాహనాలు మాత్రమే వేరే మార్గాల్లో ప్రయాణిస్తున్నాయి.భారీ వర్షాలకు అలగుపోవడంతో బ్రిడ్జిని తొవ్వారు. వెంటనే నిర్మాణం పూర్తిచేసి రాకపోకలు కొనసాగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




## అవోపా జిల్లా అధ్యక్షుడిగా ఇమ్మడి రమేష్

**కోదాడ, సెప్టెంబర్14,ప్రభాతవార్త:**



ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అవోపా సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ఇమ్మడి రమేష్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక గుడిగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన అవోపా కోదాడ 21వ వార్షికోత్సవ వేడుకలలో రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ రమేష్ ను జిల్లా అధ్యక్షునిగా ప్రకటించారు.గత సంవత్సరాలుగా కోదాడ అవోపాను సమర్థవంతంగా నిర్వహిస్తున్న రమేష్ ను అధ్యక్షునిగా నియమించినట్లు ఆయన తెలిపారు.పేద విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ,వృద్ధ వైశ్యులకు పెన్షన్లు తో పాటు పలు సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్న రమేష్ జిల్లాలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.అదేవిధంగా కోదాడ పట్టణ అవోపా అధ్యక్షునిగా కందిబండ వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.అధ్యక్షులు ఇరువురిని పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, మిత్రమండలి అభినందించారు.

## ఎమ్మెల్యే కలిసిన నూతన్ సొసైటీ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి

**అనంతగిరి సెప్టెంబర్ 14 ప్రభాత వార్త:**



ఇటీవల గొండ్రియాల సొసైటీ నూతన చైర్మన్ గా బుర్ర నరసింహారెడ్డి ఎన్నికైన సందర్భంగా ఆదివారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతన చైర్మన్ గా ఎన్నికైన బుర్ర నరసింహా రెడ్డినీ ఎమ్మెల్యే అభినందించారు.ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ సహకార సొసైటీల ద్వారా రైతాంగానికి మెరుగైన సేవలు అందించి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.రైతులకు ఎరువులు విత్తనాలు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం అందజేసే వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఎప్పటికీ మర్చిపోదని రైతులకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,నాగులుమీరా,నాగేందర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**మునగాల , సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. ఆదివారం తెలంగాణ సాయుధ పోరాటవారోత్సవాల లో భాగంగా మండల కేంద్రంలోని చిల్లంచర్ల రఘునాథం భవనం సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించి,అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలువేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి,ధర్మబిక్షం,భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు,చాకలి ఐలమ్మ, మగ్దుం మొయినుద్దీన్ పోరాటాలు చేశారని తెలిపారు.మునగాల పరగణ ప్రాంతంలో 36 మంది వీరమరణాలు పొందారని,26 మంది కాల్పుల్లో మరణించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మునగాలపిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సిపిఎం నాయకులు బర్రి శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగేందర్ రెడ్డి, స్టాలిన్ రెడ్డి, బచ్చులకూర.స్వరాజ్యం, వీరశేఖర్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా వాటర్ ప్లాంట్

**నడిగూడెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

మండలంలోని బృందావన పురం గ్రామంలో ఏళ్ల తరబడి మినరల్ వాటర్ ప్లాంట్ వినియోగంలో లేకపోవడంతో ప్రజలు మినరల్ వాటర్ కు దూరం అవుతున్నారు. 2009లో ఈ ప్లాంట్ ను ప్రారంభించి గ్రామస్తులకు మినరల్ వాటర్ సరఫరా చేసేవారు. తక్కువ ధరకు నీరు అందించేవారు. ప్రస్తుతము వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడంతో పక్క గ్రామంలో మినరల్ వాటర్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మినరల్ వాటర్ కు అలవాటు పడ్డ ప్రజలు తప్పని పరిస్థితుల్లో ఎక్కువ ధర చెల్లించి వాటర్ కొనుగోలు చేసుకుంటున్నారు. గతంలో గ్రామస్తులు ఆందోళనలు కూడా చేపట్టారు. మరమ్మతులకు కావలసిన మెటీరియల్ తెప్పించి వెంటనే మరమ్మతులు జరిపించి వినియోగంలోకి వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు .

## సంతాపం తెలిపిన నాయకులు

**నడిగూడెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చాకిరాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు,ఎమ్మార్పీఎస్ నాయకుడు మిట్టగనుపుల మోష మృతి చెందటం బాధాకరమని టిపిసిసి డెలిగేట్ సభ్యులు ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతలకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు.మోష మృతదేహం పై ఆదివారం పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి స్నేహితుడిగా ఆప్యాయతగా పలకరిస్తూ అందరి నోట మెలిగే మోషే అకస్మాత్తుగా మృతి చెందటం బాధాకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి,మాజీ వైస్ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజ్,మాజీ వైస్ ఎంపీపీ దేవబత్తిని వెంకట నరసయ్య, గ్రామ మాజీ సర్పంచ్ యాతాకుల వీరస్వామి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపురెడ్డి సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గుజ్జా అంజి, పాతకోట్ల నాగేశ్వరావు, నూకపంగు వెంకటేశ్వర్లు, మీసాల శ్రీను,దున్న లింగయ్య,రెడ్డి సైదులు శ్యామ్ ఏసుబాబు,దున్న శ్రీకాంత్,శ్రీను,సందీప్,పందిటి నవీన్, ఫిరోజ్, పిచ్చయ్య, నాగార్జున, నాగరాజు, నరేష్,వంశీ,మధు,నగేష్, కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ బీఎస్పీ ఎమ్మార్పీఎస్ పార్టీ నాయకులు కుల సంఘం నాయకులు తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు.

## రహదారిని విస్తరించాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెం నుండి బృందావనపురం,వేణుగోపాలపురం గ్రామాలకు వెళ్లే రహదారులను విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇరుకు రహదారులతో ఇబ్బందులు పడుతున్నారు.నిత్యం ఈ రహదారుల గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి.ఇరుకుగా ఉండడంతో ఎదురుగా వచ్చే భారీ వాహనాలు తప్పుకొని వెళ్లలేని పరిస్థితి నెలకొంది.ఏమాత్రం ఆ జాగ్రత్తగా వాహనాలు నడిపితే పక్కనున్న వరి పొలాల్లో పల్టీ కొట్టక తప్పదు.రహదారి పక్కనే చెరువు కట్ట ఉంది. మరోవైపు వరి పొలాలు ఉన్నాయి.ఈ క్రమంలో అధికారులు ఒక వైపు రహదారిని విస్తరిస్తే రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది.ఈ రహదారి గుండా నడిగూడెం, చెన్నకేశవపురం, కరివిరాల, రామచంద్రాపురం, రత్నవరం, మోతే మండలంలోని పలు గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. గుబురుగా రహదారికి ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనము కనిపించక ఢీకొట్టుకునే పరిస్థితి నెలకొంది. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు కూడా ఈ రహదారిపై ప్రయాణిస్తుంటాయి. అధికారులు స్పందించి వెంటనే రహదారి విస్తరణ పనులు చేపట్టాలని ఈ మేరకు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి పునర్ వైభవం తేవాలి: ఎమ్మెల్సీ కోటిరెడ్డి





ప్రభాతవార్త తిరుమలగిరి(సాగర్) సెప్టెంబర్ 14:

మండల పరిధిలోని ఎల్లాపురంతండాలోఆదివారం బి.ఆర్.యస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన....నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డిపార్టీ జెండా ఆవిష్కరణ సందర్భంగాఎమ్మెల్సీ కి గిరిజన తండా మహిళా మణులు హారతులతో స్వాగతం పలికి బి.ఆర్.యస్ పార్టీ యువకులు బాణాసంచ కాల్చి,తండాలో భారీ ర్యాలీ నిర్వహించి తండా బి.ఆర్.యస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. .ఎమ్మెల్సీ మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అమలు గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ఇబ్బంది పెట్టే,ఈ కాంగ్రెస్ పార్టీనీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బొందపెట్టి ,బి.ఆర్.యస్ పార్టీ నీ స్వాగతియ్యాలనీ పార్టీ నాయకులను సూచించారు. వ్యవసాయ రంగంపై అవగాహన లేని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్యేలు గా కొనసాగే అర్హత లేదు అని అన్నారు.ఈ సందర్భంగా ప్రజలు,నాయకులు,కార్యకర్తలు బి.ఆర్.యస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా కృషి చేసి,పార్టీ పునర్ వైభవానికి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో.....తాజా మాజీ జడ్పీటీసీ శ్రీమతి అంగోతు సూర్య భాస్య నాయక్,మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్,తాజా మాజీ బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షుడు బీవీ రమణ రాజు,యువ నాయకులు మెరావత్ ముని నాయక్(ఆస్ట్రేలియా),తాజా మాజీ సర్పంచ్ లు,తుడుం ముత్తయ్య,కోటియా నాయక్,భిక్షా నాయక్,పురుషోత్తం యాదవ్,హాలియా బి.ఆర్.యస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వద్దే సతీష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు గుండెబోయిన అంజి యాదవ్,దేవు నాయక్,జిల్లా నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, గ్రామ బి.ఆర్.యస్ ప్రధాన కార్యదర్శి సర్మన్ నాయక్, కుర్ర లాలు నాయక్, తావు నాయక్, బాలు నాయక్, పార్టీ నాయకులు, బాలు నాయక్, రాజు నాయక్, రఘు నాయక్, రమేష్ నాయక్, లాలు నాయక్, సలీం, శంకర్, అంజి నాయక్, రమేష్, మత్రు నాయక్, చవ్వా నాసర్ రెడ్డి, కోటిరెడ్డి, రావులపాటి ఎల్లయ్య, కుర్ర బాబురావు నాయక్, రాందాస్ నాయక్, గంగరాజు యాదవ్,రాజు యాదవ్, పెద్దబోయిన బిచ్చలు, బొల్లేపల్లి నరసరాజు, పాతనబోయిన సురేష్,పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన డిప్యూటీ అకౌంటెంట్ జనరల్





నాగార్జునసాగర్, ప్రభాతవార్త సెప్టెంబర్ 14:

నాగార్జునసాగర్ బుద్ధ వనాన్ని ఆదివారము నాడు తెలంగాణ రాష్ట్ర సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ సంజయ్ కామినేని సందర్శించారు. అంతకుముందు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామును, ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరితవనం, ధ్యానవనం, స్తూప వనాలను సందర్శించి మహాస్థూపం అంతర్భాగంలోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే వీడియోని వీక్షి ంచారు. అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర వీరిని బుద్ధ వనం కండువాలతో సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను, చారిత్రక వివరాలను తెలియజేశారు. వీరితోపాటు సీనియర్ ఆడిట్ ఆఫీసర్ బ్రిజేష్ కుమార్, నాగార్జునసాగర్ డ్యాం డివిజన్ కార్యాలయ సూపర్డెంట్ దుర్గాప్రసాద్, ఎస్ పి ఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అమీనాబాద్ లో నూర్ ఎలక్ట్రో హోమియో హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభం

అనంతగిరి సెప్టెంబర్ 14 ప్రభాత వార్త:



మండల పరిధిలోని అమీనాబాద్ నూర్ ఎలక్ట్రోకు హోమియో కేర్ సెంటర్ ను కోదాడ పట్టణ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జాస్తి సుబ్బారావు,రామారావు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోమియోపతి ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కారం దొరుకుతుందని ఆన్నారు. గ్రామంలో ఆర్.ఎం.పి వైద్యుడిగా అనేక సేవలందించిన హకీమ్ ఖాజా హోమియోపతిలోను తనదైన వైద్య శైలిని కనబరుస్తున్నారని తెలిపారు.అనంతరం గ్రామంలో డాక్టర్ ఖాజా అందించిన వైద్య సేవలపై పలువురు వారి అనుభవాలను పంచుకున్నారు.హకీమ్ ఖాజా మాట్లాడుతూ ప్రజలకు వై ధ్యం భారం కావొద్దనే ఉద్దేశ్యంతోనే తను ఎలక్ట్రోహోమియో హెల్త్ కేర్ సెంటర్ను ప్రారంభించినట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తాను చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలలో భాగంగా ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.కార్యక్రమంలో నేనుసైతం సమాజం కోసం ఫౌండర్ బ్రదర్ షపి,ప్రముఖ సినిడైరెక్టర్ మహాలంక సైనాపతి, రాష్ట్ర లారీ అసోసియేషన్ అధ్యక్షుడు రామినేని శ్రీను,మాజీ సర్పంచులు చిలకమూడు విశ్వేశ్వరరావు,డా.ముత్తినేని కోటేశ్వరరావు,డాక్టర్ రఫీ,కిజర్, చిత్తలూరి వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రరావు,రమేష్, లక్ష్మీ ్మనారా యణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా గురించి ఆందోళన చెందవద్దు



ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 14:

మండలనికి ప్రభుత్వం కేటాయించిన యూరియాను రైతులకు సకాలంలో అందే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయ అధికారి గంట హర్షిత అన్నారు.ఆదివారం తిరుమలగిరి మండలానికి 80 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు పంపిణీ చేసే నిమిత్తం వచ్చింది. యూరియాను మండల కేంద్రంలోని రైతు వేదికతో పాటు డొక్కలభాయి తండాలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న మూడు, నాలుగు రోజుల్లో మరికొంత యూరియా స్టాక్ మండలానికి రానున్నదని ఆమె తెలియజేశారు. రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా టోకెన్ సిస్టం ద్వారా యూరియా పంపిణీని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైతులు యూరియా యొక్క నిల్వలను సద్వినియోగం చేసుకుంటూ దానితోపాటు నానో యూరియా ను కూడా వాడితే అధిక ప్రయోజనం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## మర్రిగూడ పోలీసుల స్పెషల్ డ్రైవ్

మర్రిగూడ,14సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండలంలోని నరసాపురం గ్రామం గేటువద్ద ఆదివారం సాయంత్రం ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.డ్రంక్అండ్ డ్రైవ్,వాహనాల తనిఖీ, డ్రైవింగ్‌లో నిర్లక్ష్యధోరణిని పరీక్షించారు. అనుమానాస్పదంగా ఉన్న ఓ జెసిబిని పట్టుకుని విచారించగా,అందులో డ్రైవర్ పరారయ్యాడని తెలిసింది. ఒక వారం రోజులగా ఆ జెసిబి వాహనం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంవాసి యజమానిదిగా గుర్తించిన పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకుని యజమాని వివరాలను సేకరించారు.వెంటనే వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.ముఖ్యంగా సాయంత్రంవేళల్లో పోలీసులు స్పెషల్ డ్రైవ్‌లో చట్టవ్యతిరేకపరమైన రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్న వాహన యజమానులను గుర్తించడం మర్రిగూడ పోలీసులుకు హాట్సాఫ్ చెప్పాలని మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎస్ఐతోపాటు సిబ్బంది రవికుమార్,అశోక్,అనిల్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.





## దరఖాస్తుల ఆహ్వానం.

త్రిపురారం. ప్రభాతవార్త:

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ( టి.ఓ ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఓపెన్ 10, ఇంటర్ 2025 2026 విద్యా సంవత్సరానికి గాను నేరుగా ప్రవేశాలకు ఈనెల 18 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నాయి పాలెం ప్రధాన ఉపాధ్యాయులు, సమన్వయకర్త ఉమ్మడి సైదిరెడ్డి, సహాయ సమన్వయకర్త మాలోతు దశరథ్ నాయక్ లు కోరారు. ఆదివారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ వివిధ కారణాల వల్ల చదువు మధ్యలో మానేసిన వారికి ఇది మంచి అవకాశం అని ఓపెన్ ఇంటర్ కోర్సు ఒక ఏడాదిలోనే పూర్తి చేసే అవకాశం ఉందని, అర్హతలు ఉన్న ఆశావాహ అభ్యర్థులు అవసరమైన ధృవ పత్రాలతో స్థానిక ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్యయన కేంద్రంలో సంప్రదించాలన్నారు. అ దనపు సమాచారం కొరకు9849573645, 8555917912 సెల్ నెంబర్ల ను సంప్రదించాలన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు నుండి సాగర్‌కు భారీగా వరద

నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 14



నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా వరద ఉధృతి కొనసాగుతుంది, శనివారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 7 క్రస్ట్ గేట్లను తెరిసి,నీటిని సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 2,74,007,క్యూసెక్కుల వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది, శనివారం సాగర్ ప్రాజెక్టు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసిన అధికారులు,ఇందులో 24 గేట్లు ఐదు అడుగులు,రెండు గేట్లు పది అడుగుల ద్వారా 2,23,564 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 589.70 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 311.1486,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,019,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 6,325,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 32,399, క్యూసెక్కులుఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400,క్యూసెక్కులుల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కుల నీరు దిగుబకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో 2,74,007 క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.

## దళిత యువకుడి పై దాడి అమానుషం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 14



వినాయక నిమజ్జనం సందర్భంగా కైకలూరులో దళిత యువకులపై జరిగిన దాడిని ఖండిస్తూ నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక హిల్ కాలని బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో!!! అగ్రకులాల దాడిలో గాయపడిన వారికి సంఘీభావం తెలుపుతూ కాసేపు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోవడం పట్ల స్థానిక దళిత నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దళిత నాయకులు మాట్లాడుతూ. దేశంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దళితులపై దాడులు పెరిగాయని రాజ్యాంగం అమలులో పాలకులు నిరక్ష ్యం వహిస్తున్నారని అందువల్ల దళితులపై దాడులు ఎక్కువ జరుగుతున్నాయని అన్నారు. కేవలం వినాయక నిమజ్జనానికి సంబంధించి దళిత యువకుడు దొనపాటి మహేష్ పై దాడి చేయడం దారుణం అని దాడికి కారణమైన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంద రఘువీర్, గుంటి కోటేశ్వరరావు, నరేందర్, బత్తుల ప్రకాష్, రవీంద్ర భూపతి, యాళ్ళ విజయ్, నాగేందర్ వీరబాబు, యెబు రాజు, తన్వీర్, గణేష్ తంగరాజు, రామదాసు. పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

**చండూరు,14సెప్టెంబర్,ప్రభాతవార్త:**
విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని టిపిటిఎల్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు.ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ నల్లగొండజిల్లా స్థాయి విద్యా,వైజ్ఞానిక శిక్షణ తరగతులు చండూరు పట్టణంలోని అనసూయ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద మద్య తరగతి విద్యార్థుల చదువు మద్యలో ఆపడానికి కంకణం కట్టుకున్నాయని అన్నారు.కేంద్రం నూతన జాతీయ విధానానిన అన్ని రాష్ట్రాలపై రద్దుడం జరుగుతుందని, విద్యారంగంలోని మూఢనమ్మకాలు, మతవిద్వేషాలు రెచ్చగొట్టేవిదంగా ఇలాంటి




సంస్కరణలు తీసుకురావడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ముల్కలపల్లి రాములు మాట్లాడుతూ తెలంగాణలో మార్పురావాలని, కాంగ్రెస్ రావాలని ఎన్నికల ప్రచారంలో అనేక వాగ్దానాలు చేసిన రేవంత్‌రెడ్డి ఆచరణలో మాత్రం శూన్యమని,అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో విద్య కొనసాగించే పేద మధ్యతరగతి విద్యార్థుల బకాయిలో ఉన్న స్కాలర్‌షిప్,ఫీజ్ రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేస్తామని చెప్పి గద్దెనెక్కి కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించలేదని, మెస్‌చార్జీలు సైతం విడుదలచేయలేదని,అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అర్థాకలితో విద్యార్థులు విద్యను ఎలా అభ్యసిస్తారో మంత్రులు సమాధానం చెప్పాలన్నారు.విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం భారత విద్యార్థిఫెడరేషన్ చేపట్టే పోరాటంలో విద్యార్థిలోకం సిద్ధంకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్,ఖమ్మంపాటి శంకర్,రాష్ట్ర కమిటీ సభ్యులు సోషల్ మీడియా బాధ్యులు భరత్,కుర్ర సైదానాయక్,రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ కుంచం కావ్య,స్పంద,బుడిగ వెంకటేష్,కోరె రమేష్;ముస్కు రవిందర్,మారుపాక కిరణ్, నవదీప్,జగన్‌నాయక్,జగదీష్,వీరన్న,సైఫ్,ప్రసన్న,ప్రణీత్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

**గట్టుప్పల్,14సెప్టెంబర్,ప్రభాతవార్త:**
కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు నాలుగు లేబర్ కోడ్‌లు ప్రవేశపెట్టడంద్వారా కార్మికవర్గాన్ని ఆధునిక బానిసలుగా మార్చే విధానాన్ని చేపట్టిన నేపథ్యంలో సమరశీల ఉద్యమాలకు సిద్ధంకావాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మినారాయణ కార్మికవర్గానికి పిలుపునిచ్చారు.ఆదివారం సిఐటియు మండల కమిటీ సమావేశం అచ్చిన బీరప్ప అధ్యక్షతన నిర్వహించారు.సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయకపోతే పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ప్రభుత్వరంగ సంస్థలకు స్వదేశీ విదేశీ కార్పోరేట్ కంపెనీలకు




దత్తతం చేయడంద్వారా ప్రజా స్వామ్యంపై తీవ్రమైన ముప్పు ఉంటుదన్నారు.ప్రజల అసంతృప్తిని పక్కదారిపట్టించేందకు విద్వేష రాజకీయాలను వృద్ధి చేస్తున్నారని ఆంధోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు.అధికారంలోకి వచ్చినా ఏ రంగానికి చెందిన కార్మిక సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు.పనిగంటల పెంపుద్వారా కార్మిక హక్కులను దాడి చేస్తున్నారని,ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,జిల్లా నాయకులు వరికుప్పల ముత్యాలు,వివిద రంగాల యూనియన్ నాయకులు కర్నాటి సుధాకర్,కక్కునూరి రాము,ఏర్పుల సైదులు,ఇడెం వేదావతి,భీమగాని భవాని,రాణి,గంట నరసింహ,దుబ్బాక శంకరయ్య,సిఐటియు నాయకులు పెద్దగాని నరసింహ,రబ్బాని,వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట స్వామివారి సేవలో మంత్రి జూపల్లి



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 14 ప్రభాతవా**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఆదివారం తెలంగాణ ఎక్సైజ్ శాఖ,టూరిజం శాఖ, మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వయంభు నరసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయ అర్చకులు, దర్శనం అనంతరం ఆలయ ముఖ మంటపంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక అష్టోత్తర పూజలు నిర్వహించి, ఆశీర్వాదం చేసిన ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, స్వామివారి చిత్రపటాన్ని లడ్డు ప్రసాదాన్ని ఆలయ డి ఈ ఓ దోర్బల భాస్కర్ శర్మ అందజేశారు.వారి వెంట ఆలయ ఉపప్రధానార్చకులు శ్రీధరాచార్యులు ఏఈఓ మహేష్ కుమార్ సూపరింటెండెంట్ రాజన్ బాబు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు...

## శాతవాహన కమిటీ ఎన్నిక

**కొండమల్లేపల్లి,14సెప్టెంబర్,ప్రభాతవార్త:**
కొండమల్లేపల్లి శాతవాహన నగర్ కాలనీ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశంలో శాతవాహన కాలనీ 2025-26 సంవత్సరానికి తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు.ఈ కమిటీలో అధ్యక్షుడుగా వాసికర్ల రమేష్,ప్రధాన కార్యదర్శిగా శిరందాసు రవికుమార్,ఉపాధ్యక్షుడు కండె శ్రీకాంత్,కోశాధికారి నేలంటి వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శిగా దూదిపాల కొండలురెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.కాగా 15మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా,ఇంటి ఓనర్స్,ప్లాట్ ఓనర్స్ సాధారణ సభ్యులుగా ఉంటారని తెలిపారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**మఠంపల్లి. సెప్టెంబర్ 14 ప్రభాతవార్త.**



దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘం మధిర నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలోని రైల్వే క్వార్టర్స్ లో ఏకగ్రీవంగా జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సౌత్ సెంట్రల్ రైల్వే జోనల్ డిప్యూటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లా, యాదగిరి, సికింద్రాబాద్ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ గాన గాని వెంకట్ నూతన కార్యవర్గం సెక్రటరీగా సూర్యదేవర శ్రీనివాస చారి చైర్మన్ టి వీరభద్రం కోశాధికారి కాసర్ల రామకోటి వైస్ చైర్మన్ ఎల్ నరేష్ డిప్యూటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జనార్ధన చారి రామకృష్ణ నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం రెండు సంవత్సరాలపాటు పదవీకాలంలో కొనసాగుతుందని వారు తెలిపారు

## అయ్యో...ఇది మర్రిగూడ బస్టాండే.....

**మర్రిగూడ,14సెప్టెంబర్,ప్రభాతవార్త:**
మర్రిగూడ బస్టాండ్‌ను ప్రయాణికులు గుర్తించలేని దీనస్థితికి మారిపోయిందని మండల ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.చినుకు పడితే చిత్తడి,గుంటలలో నీరు నిలిచి ఉంటుంది.చినుకు పడకపోతే గుంతలు, మెట్టలతో ఆయాసప్యాసాలతో ఆర్టీసి బస్సులు ఆ గుంతలు,మిట్టలలో ప్రయాణించడం ఘోరంగా ఉంటుంది.కొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్య ధోరణి చేస్తున్న స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రస్తుతం అధికారుల వ్యవహారం మరింత చూడముచ్చటగా మారిపోయిందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయ్యో మర్రిగూడ బస్టాండ్ ఎక్కడ అని అడ్రస్‌కోసం గుర్తు తెలియని వ్యక్తులు,ఇతర ప్రాంతాల ప్రయాణికులు వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది.అక్కడ సర్పంచులు,సంబంధిత రవాణా ఆర్టీసి అధికారులు మారినప్పటికీ మర్రిగూడ బస్టాండ్ ముఖచిత్రం కడుదీనంగా చూపరులకు అసహ్యంగా నీరు నిలువ గంటులలో పరిస్థితి దీనంగా ఉండటం మరింత చోద్యంగా మారిందని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అయ్యా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మర్రిగూడ బస్టాండ్ దుస్థితిని తక్షణం పర్యవేక్షించి ప్రయాణికుల సంరక్షణార్థం తక్షణచర్యలు చేపట్టి హైద్రాబాద్‌నుండి నల్లగొండకు, మిర్యాలగూడ,మర్రిగూడ నుంచి దేవరకొండ,యాదగిరిగుట్ట మాల్ పరిసర ప్రాంతాలకు వెళ్లే బస్సుప్రయాణికులకు కనీస సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# మునుగోడు వార్త

## చారుమతి చైల్డ్ కేర్‌సెంటర్‌లో పుట్టినరోజు వేడుకలు




**చండూరు,14సెప్టెంబర్,ప్రభాతవార్త:**
నల్లగొండ పట్టణంలోని పానగల్లులోగల చారుమతి చైల్డ్ కేర్‌సెంటర్‌లో సమాచార హక్కు పరిరక్షణ సమితి,ఎలక్షన్ వాచ్‌కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ కుమార్తె వేదశ్రీ పుట్టినరోజు వేడుకలను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించి,అనంతరం జయమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు అల్పాహారం, నిత్యావసర వస్తువులు,స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.అంతకుముందు హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బొమ్మరబోయిన మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ శక్తి వాయిస్ అధ్యక్షురాలు సరిత,చారుమతి చైల్డ్ కేర్‌సెంటర్ నిర్వాహకులు నాగసేనారెడ్డి,బకరం వెంకన్న,యాదగిరి గౌడ్,షరీఫ్,బొమ్మరబోయిన నాగార్జున,రాజు,నోముల క్రాంతియాదవ్, శ్రీనివాస్,శ్రీలత,నరసింహ,దీపిక,ప్రముఖులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మీసేవా ఆపరేటర్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా చెరుపల్లి కృష్ణ

**గట్టుప్పల్,14సెప్టెంబర్,ప్రభాతవార్త:**
తెలంగాణ మీసేవా ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా చెరుపల్లి కృష్ణ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలియజేస్తూ,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని,మీసేవ మిత్రులకు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మీసేవా ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తుల జీవన్ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి కొత్త కిరణ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్స్ అశ్విన్‌గౌడ్, జగదీష్,లచ్చయ్య,ఉపాధ్యక్షుడు పనస చంద్రశేఖర్,శివకుమార్,కోశాధికారి గొట్టిపర్తి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు,కార్యదర్శులు,మీసేవా ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## రేషన్ షాపు నిర్వహణ బాధ్యతలో నిర్లక్ష్యం వహిస్తే తక్షణం రాజీనామా చేయాలి..

**మర్రిగూడ,14సెప్టెంబర్,ప్రభాతవార్త:**



ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే డీలర్‌షిప్ రద్దు ఖాయం అని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు.ఇటీవల మండలంలోని వట్టిపల్లి,ఎరుగండ్లపల్లి ,పలు గ్రామాలలో చౌక దుకాణాలను తనిఖీ చేశారు. ప్రభాతవార్తతో మాట్లాడుతూ కొందరు డీలర్లు రేషన్ ఇవ్వడానికి బదులుగా డబ్బు ఇచ్చి బియ్యం కొనుగోలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.అలాంటివారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రఘునందన్ హెచ్చరించారు.రేషన్ నిర్వహణ చేతకాకపోతే రాజీనామా చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఆయా గ్రామాలలో రేషన్ కార్డులు సమయానుకూలత పాటించడంలేదని విచారణలో తేలిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యం లబ్దిదారులకు అందజేయడంలో పురుగులు పట్టడం,తుట్టెలు పట్టడంవంటివి ఎక్కడైనా కనిపిస్తే తక్షణం లబ్దిదారులుగానీ,ప్రజలు వెంటనే తమకు తెలియజేయాలని ఆయన కోరారు.మండలంలోని ఓ గ్రామంలో నాకు చేతనైతలేదు సార్ అని ఓ డీలర్ తనయొక్క అసహనాన్ని ఎన్ఫోర్స్‌మెంట్ జిల్లా అధికారిముందు స్పష్టత తెలపడం మరింత విడ్డూరంగా ఉందని ఆ గ్రామస్తులు ముక్కున వేలేసుకున్నారు.ఏదిఏమైనా ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యం పథకాన్ని లబ్దిదారులకు అందేవిదంగా చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ప్రభుత్వాన్ని అపోహపాలు చేయకుండా తప్పుకుంటే బాగుంటుందని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఈ తనిఖీల్లో విజిలెన్స అధికారులు యాదయ్య, అంజయ్యలు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకునికి ఘన సన్మానం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 14**

నార్కెట్పల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ మనుగడకు గత 40 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తూ నిత్యం పార్టీ కోసం శ్రమిస్తూ సీనియర్ బిజెపి నాయకుడిగా తనదంటూ ఒక ముద్ర వేసుకున్న మండల ఆర్ఎంపి,సీనియర్ కరసేవక్, పాల్వాయి భాస్కర రావు, భారతీయ జనతా పార్టీ అభివృద్ధితోపాటు నార్కెట్పల్లి మండల ఆర్యవైశ్యుల అభివృద్ధి కూడా ఎంతగానో కృషిచేసి మండల ఆర్యవైశ్య మహాసభకు గుర్తింపు తెచ్చిన నాయకులని నార్కెట్పల్లి మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బిల్లకంటి శ్రీకాంత్ అన్నారు. మండల భారతీయ జనతా పార్టీ, మండల ఆర్యవైశ్యులు ఆయనకు రెండు కళ్ళుగా పార్టీని, ఆర్యవైశ్య సంఘాన్ని అభివృద్ధి కి కృషి చేసి కాపాడి నిలబెట్టారు. సుదీర్ఘకాలంగా ప్రజాసేవ చేస్తూ ఎన్నో పదవులను అలంకరించి వాటికే అలంకారంగా తమ విధులను నిర్వర్తించి వన్నె తెచ్చారు ఆయన. భారతీయ జనతా పార్టీలో ఒక ఆర్ఎస్ఎస్ కరసేవగ్గా తన యాత్రను ప్రారంభించి మండల పార్టీ, జిల్లా పార్టీ, అదేవిధంగా నియోజకవర్గ నాయకులుగా సేవలను అందించారు. ఒకానొక సమయంలో జడ్పీటీసీగా



ఒంటరి పోరాటం చేసి, తాను బిజెపి పార్టీ ఉందని మండలానికి గుర్తింపు తెచ్చారు. అదేవిధంగా నార్కట్పల్లి ఆర్యవైశ్యుల కోసం దాతల సహకారంతో వాసవి భవనాన్ని అలుపెరగని పోరాటంతో నిలబెట్టి కృషి చేసి కట్టించి ఈరోజు అనేక కార్యక్రమాలను ఆర్యవైశ్యులంతా సామూహికంగా చేసుకోవడానికి ఒక సముదాయాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ పాల్వాయి భాస్కర్ రావు అని మండల ఆర్య వైశ్యులు, పార్టీ నాయకులు కొనియాడారు. నిత్యం ప్రజా సేవలో అంకిత మవుతూ జాతీయ జెండా ఆవిష్కరణకు ( జనగణమన ఉత్సవ సమితి), ప్రతినిత్యం తూవా తప్పకుండా పాల్గొంటూ, దేశభక్తి చాటుకుంటూ,రామమందిర నిర్మాణంలో కర సేవకులుగా పాల్గొన్న ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర జిల్లా నాయకులుగా గుర్తింపు పొందడమే కాకుండా, ఆర్.ఎం.పి వైద్యుడు గా నిర్భాగ్యులకు నిరు పేదలకు ఎంతో సేవ చేసిన పాల్వాయి భాస్కరరావు సరోజిని దంపతుల 56 వ పెళ్లిరోజు సందర్భంగా మండల ఆర్య వైశ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు ఆ దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని, మరిన్ని సేవలు అందించేలా ఆ భగవంతుడు శక్తిసామర్థ్యాలను అందించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్, ఆర్యవైశ్య నాయకులు దేవరశెట్టి నారాయణ, పాల్వాయి ప్రసాద్, వడ్డగోని రామలింగం,పల్లెర్ల నాగరాజు, నల్లగొండ నాగరాజు, పసునూరి సంపత్, వెంకన్న,గంప నాగభూషణం, నడింపల్లి శ్రవణ్, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్య కర్తలు, మండల ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు.

# సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు : సీపీఎం నేతలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని, మతోన్మాదశక్తులు వాస్తవాన్ని వక్రీకరిస్తున్నాయని సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ జెండాను ఎగురవేశారు. అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించి, మృతవీరులను స్మరించు కున్నారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు నాయకులు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటాన్ని హిందూ, ముస్లిం గొడవగా.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చిత్రీకరిస్తుందని దుయ్యబట్టారు. ఈ పోరాటంలో 4 వేల మంది బలిదానం, 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ, 3 వేల గ్రామాలకు విముక్తి లభించిందని వివరించారు. నిజాం రజాకారుల అండతో దొరల దౌర్జన్యాలు చేసిన కమ్యూనిస్టులు తలవంచలేదని, అన్ని వర్గాల ప్రజల ఐక్యంగా పోరాటం నిర్వహించారని గుర్తుచేశారు. బీజేపీ నేతలు ఈ చరిత్రను వక్రీకరించడం విడ్డూరమని విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ



గుండ్రాంపల్లి చుట్టుపక్కల గ్రామాల్లో కాశీంరజ్వీ, సయ్యద్ మక్బూల్ అరాచకాలకు హద్దు లేకుండా పోవడంతో కమ్యూనిస్టు దళాలు వారి వెన్నులో వణుకు పుట్టించాయన్నారు. పేదల కోసమే ఎర్రజెండా పుట్టిందని, ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడేదే లేదని చెప్పారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, బొజ్జ చిన్న వెంకులు, మల్లం మహేష్, జిట్టా సరోజ, పెంజర్ల సైదులు, రాచకొండ వెంకటేశ్వర్లు, వివిధ ప్రజా సంఘాల నాయకులు మారయ్య, కుమ్మరి శంకర్, ఆరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, ఐతరాజు నరసింహ, పంది నరేష్, కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# బిజెపి కార్యకర్తలు సేవా కార్యక్రమాలు చేపట్టాలి

**కట్టంగూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త,**

ఈనెల 17వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నీలం నాగరాజు గౌడ్ అధ్యక్షతన బిజెపి మండల కార్యశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పక్షం రోజులు కట్టంగూర్ మండలంలో సేవా కార్యక్రమములు చేయాలని అందులో భాగంగా స్వచ్ఛాభారత్, మొక్కలునాటడం, దివ్యాంగులను సన్మానించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈనెల 17వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి కార్యకర్తలు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతి బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు తన ఇంటి పైనా జాతీయ జెండా ఎగురవేయాలని సూచించారు. అదేవిధంగా అక్టోబర్ 2వ తేదీన ప్రతి బూత్లో గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి నిర్వహించి వారి చిత్రపటాలకు పూల మాలాలు వేసి నివాలులు అర్పించాలన్నారు. ఈకార్యక్రమం లో జిల్లా నాయకులు గున్నాల నాగరాజు, బత్తిని నాగరాజుగౌడ్, కట్టంగూరు మండల ప్రదాన కార్యదర్శి బసవోజు వినోద్ కుమార్, ఐతగోని శివ గౌడ్ , ఉపాధ్యక్షులు చెరుకు నాగరాజు, జడిగల వీరస్వామి, బూత్ అధ్యక్షులు పెద్ది సతీష్, అంతటి రాజు,గంజి ఆంజనేయులు, జూలూరి నాగరాజ్, పబ్బు వినయ్, పర్నే సంతోష్ రెడ్డి, పోలోజు జలేంద్రాచారి, పబ్బు ప్రశాంత్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.






## లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ఆసుపత్రి బిల్లులతో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంల ద్వారా సీఎంఆర్ఎఫ్కు దరఖాస్తు చేసు కున్నారు. దీంతో గుత్తా నర్సింహారెడ్డికి రూ. లక్ష, సుంకరి నర్సింహాకు రూ.60వేలు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యాయి. ఈ మంజూరైన చెక్కులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్ నాయకులు జనపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, మర్రి రమేష్, మేడబోయిన శ్రీను, బోయ స్వామి, ఎలిమినేటి హరి ప్రసాద్, అనంతుల శంకర్, మందుగుల కుమార్, బోయ లక్ష్మయ్య, గంగాపురం వెంకన్న, బోయ రాములు, మర్రి సత్తయ్య, కంబాలపల్లి లింగస్వామి, జనపాల నర్సింహ, అంతటి నాగరాజు, మాదగోని వెంకన్న, మాదగోని మహేష్, బొడ్డు యాదయ్య, వసుకుల శంకర్, పాకాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలి



**చిట్యాల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మైల నరసింహ అన్నారు. ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు పీక వెంకన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాపక్షం మండల కార్యాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ పక్షం రోజులు రక్తదాన శిబిరాలు, దివ్యాంగుల ప్రతిభను గుర్తించి వారికి సన్మానం చేయాలని, ప్రతి బూత్ లో మొక్కలు నాటాలని, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పున్న విష్ణు, ఆకుల వెంకన్న, గోపాల్ రెడ్డి, వరికుప్పల నరసింహ, అశోక్, నరేంద్ర చారి, కోటేష్, సాయికిరణ్, మహేష్ తదితరులు ఉన్నారు.

## పెద్ది లక్ష్మీ మృతికి టిపిసిసి నేత దైద రవీందర్ ఘన నివాళి

**కట్టంగూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త,** మండల కేంద్రానికి చెందిన పెద్ది యాదయ్య గౌడ్ కోడలు పెద్ది లక్ష్మీ ఇటీవల మృతి చెందగా ఆదివారం జరిగిన దశదిన కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను, చిన్నారులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహ గౌడ్, అంతటి గోపాల్ గౌడ్, అంతటి నగేష్ గౌడ్, చెరుకు రామన్న, చెరుకు శ్రీను, పెద్ది సైదులు, పెద్ది మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ రుద్రాక్షి యర్రయ్య విగ్రహం, బస్ షెల్టర్ నిర్మాణం

అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో స్థలం పరిశీలన

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఉమ్మడి తానేదారుపల్లి గ్రామ మాజీ సర్పంచ్, సిపిఎం సీనియర్ నాయకులు నల్గొండ మున్సిపాలిటీ 3వ వార్డు శేషమ్మ గూడెం పరిధిలోని ఎస్టీ కాలనీకి చెందిన కామ్రేడ్ రుద్రాక్షిఎర్రయ్య విగ్రహము గ్రామంలో ని రైతు వేదిక భవనం ఖాజీ రామారం స్టేజ్ దగ్గర బస్సు షెల్టర్ నిర్మాణానికి రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులంతా కలిసి ఆదివారం ఉదయం సముద్రం ప్రక్కన ఖాజీ రామారం కూడలి పోయే దారిలో స్థలం పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజన కుటుంబంలో పుట్టి గ్రామ సర్పంచిగా పనిచేస్తూ ప్రజల కోసం పనిచేసిన మహా నాయకుడు కామ్రేడ్ రుద్రాక్ష ఎర్రయ్య అని కొనియాడారు ఒర్వలేని కొంతమంది 1991 లో నక్సలైట్ల ముసుగులో అరాచక నరహంతక గుండాలచే హత్యకు గురయ్యారని అన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా వారి ఆశయ స్ఫూర్తి మా హృదయాల్లో పదిలంగా ఉంటుందని అన్నారు. గ్రామస్తులంతా కామ్రేడ్ రుద్రాక్ష ఎర్రయ్య గ్రామానికి చేసిన సేవలను కొనియాడుతూ వారి కృషితో ఎస్టీ కాలనీ ఇండ్లు లేని పేదలందరికీ ఇళ్లు నిర్మాణం చేయించాలని అన్నారు. ఆ కాలనీకి ఎర్రయ్య నగర్ గా నామకరణం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసు కున్నారు. వారి జ్ఞాపకార్థం రాజకీయాలకతీతంగా గ్రామస్తులంతా కలిసి విగ్రహము మరియు బస్ షెల్టర్ నిర్మాణం చేయాలని ఖాజీ రామారం పోయే దారికి ఎర్రయ్య మార్గంగా నామకరణం చేయడం జరిగింది. త్వరలో నిర్మాణ



కమిటీ ఏర్పాటు చేసుకొని నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణ యించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, శాఖ కార్యదర్శి రుద్రాక్ష రామచంద్రయ్య, గ్రామస్తులు అఖిల పక్ష నాయకులు పేరం రామస్వామి, రుద్రాక్ష దుర్గయ్య, దొనకొండ రవికుమార్, పాలకూరి యాదయ్య, బూర జానయ్య, బూర సత్తయ్య, రుద్రాక్షి యాదయ్య, నకిరేకంటి సైదులు, కుందారపు సైదులు, నకిరేకంటి జానయ్య, రుద్రాక్షి జ్యోతి బస్, కొందూరు రమేష్, కొండ్ర జానయ్య, రుద్రాక్ష రమేష్, అనంతుల వేణు, రుద్రాక్షి శ్రీనివాస్, బండమీది విజయ్, రుద్రాక్ష యాదగిరి, బండమీది వెంకన్న, దండంపల్లి సైదులు, గోలి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

ఎరువుల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు బాధాకరం

మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** పంటలకు సరిపడా యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మండిపడ్డారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువుల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను చూస్తే మళ్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని రోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. తెలంగాణ రాకముందు ఎరువులు, విత్తనాల కోసం రైతులు చెప్పులను లైన్ లో పెట్టి గంటల తరబడి నిరీక్షించారని, ప్రస్తుతం అదే పరిస్థితి ప్రతి చోట కనిపిస్తుందన్నారు. అన్నదాతలు ప్రతిరోజు యూరియా కోసం ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకం, ఆధార్ కార్డు పై ఒక్క యూరియా బస్తానే ఇస్తుండడంతో ఐదుఎకరాలు, పదిఎకరాల భూమి ఉన్న రైతులకు అది ఏ మూలకు సరిపోదని పేర్కొన్నారు. ఎకరాకు సుమారు రూ. 25 నుండి 30 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు ఎరువు వేసే సమయంలో యూరియా లభించకుండా పంట దిగుబడిలో ప్రభావం చూపే అవకాశం ఉంటుందన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క రోజు కూడా ఎరువుల కోసం ఇబ్బంది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతోనే ఈ అవస్థ అని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎకరాకు కనీసం రెండు బస్తాల యూరియాను సరాపరా చేయాలని డిమాండ్ చేశారు. యూరియా దొరకక దిగుబడి రాదనే దిగులుతో రైతులు సతమతమవుతున్నారని, తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంటుందని స్పష్టం చేశారు. తక్షణమే రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పక తప్పదని రవీంద్ర కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశాం అని రైతులు ఇప్పుడు బాధపడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే పాత రోజులు వస్తాయని, కెసిఆర్ ఎప్పుడో చెప్పారని, కెసిఆర్ అన్న మాటనే నిజమైందని ఈ మాటను రైతులు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ లో 13,814 కేసుల పరిష్కారం ..

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్



**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న ఇది కేసులు 699,డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు లీజు తీ మ్ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 5319,ఈ పెట్టి కేసులు 7796, సైబర్ క్రైమ్ 135 కేసులలో 54,08,392 రూపాయలు బాధితుల అకౌంట్ కి రిఫండ్ చేయడం జరిగింది జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి నిన్న శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజ మార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 13,814 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి ..

చెడు అలవాట్లకు బానిసలు కావద్దు..

నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి ..

ఘనంగా ఎస్ఆర్ విద్యాసంస్థల ఫేర్వెల్ డే

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 14 :** విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని నల్లగొండ డిఎస్పి కొలను శివరాంరెడ్డి సూచించారు. నల్లగొండ పట్టణంలోని ఎన్ఆర్ఎస్ గార్డెన్స్ లో ఆదివారం నిర్వహించిన ఫేర్వెల్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.




చదువుతో పోరాటం చేస్తేనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఇంటర్మీడియట్ దశ జీవితాలను మార్చివేస్తుందని ఆలోచనను గమనించి విద్యార్థులు కష్టపడాలని అన్నారు. ఈ దశలో వేసే అడుగే రేపు భవిష్యత్తుకు పునాది అవుతుందని సమాజానికి మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వివిధ విభాగాలలో ఉత్తమంగా రాణించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ వేడుకలో ఎస్ఆర్ జూనియర్ కళాశాల జోనల్ ఇంచార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ మనోజ్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపల్ రూప, డీన్ కిషోర్ బాబు, ఏవో సరిత రెడ్డి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



నల్లగొండ వార్త

# రాష్ట్ర గవర్నర్ పర్యటన దృష్ట్యా నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ కలెక్టరేట్ సెప్టెంబర్ 14, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో జిల్లా అధికారులతో సమీక్షతో పాటు, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులతో ముఖాముఖి నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని కోరారు. వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా ఉంటుందని, ఆ రోజు ఫిర్యాదులు సమర్పించవచ్చని ఆమె పేర్కొన్నారు.

# అటెండర్ లతీఫ్ సాబ్ కు పూర్వ విద్యార్థుల చేయూత



**సెప్టెంబర్ 14ప్రభాత వార్త తిప్పర్తి** తిప్పర్తి మండలంలోని సిలార్మియగూడెం గ్రామంలో గత 55 సంవత్సరాలుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అటెండర్ గా పనిచేస్తున్న లతిఫ్ సాబ్ కు ఆదివారం వివిధ హోదాలలో ఉన్న పూర్వ విద్యార్థులు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు స్థానిక గ్రామస్తుడు చింతకుంట్ల రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అటెండర్ లతీఫ్ సాబ్ ను సన్మానించి గ్రామంలో విద్యార్థులని విద్యాబుద్ధులు నేర్పించడంలో బాధ్యతతో ఉండే వ్యక్తిని అన్నారు. గ్రామంలో ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో వివిధ హోదాలలో ఉండి తన గ్రామానికి ఎంతో కొంత చేయాలని సంకల్పంతో గ్రామ అభివృద్ధిలో పాటు పడుతుండడం అభినందనీయం అని అన్నారు అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని పూర్వ విద్యార్థులు 1,5,500;00 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్య క్రమంలో . ఎం సైదులు. వెంకటయ్య. సిరసవాడవీరయ్య. సిలువేరు వెంకటేశ్వర్లు. పోతు రాజు. గోలి వెంకన్న రజియా. యాదయ్య. రవి కుమార్. లింగ స్వామి. కైలాసపతి లోడంగి వెంకటేశ్వర్లు. సత్య నారాయణ. చంద్రయ్య. మహ్మద్ బాబర్. గుండాల చంద్రశేఖర్. పద్మ. ఉమా. లతీఫ్ షాప్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# 29 న సద్దుల బతుకమ్మ, 2 న దసరా పండుగలు జరుపుకోవాలి

**శాలిగౌరారం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14.** శాలిగౌరారం మండల బ్రాహ్మణ మిత్ర బృందం ఆధ్వర్యంలో రామడుగు వెంకట్రామశర్మ అధ్యక్షతన సమావేశమై పండుగ తేదీలను నిర్ణయించారు. ఈ నెల 21 న ఆదివారం ఎంగిలి పువ్వు బతుకమ్మ, 22 సోమవారం నుంచి శరన్నవ రాత్రి ఉత్సవాలు ప్రారంభం, 29 న సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ, అక్టోబర్ 2 న గురువారం విజయదశమి (దసరా) పండుగ చేయుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రజలు ఈ పండుగలను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో బ్రాహ్మణులు, పురోహితులు వావిలాల వేణునాథ శర్మ, వావిలాల రామలింగయ్య శర్మ, కొడవటి గంటి సుబ్రహ్మణ్య శర్మ, కొండగడప వెంకటేశ్వర శర్మ, వావిలాల లక్ష్మీ ప్రసాద్ శర్మ, ఇనుగంటి లక్ష్మీనరసయ్య శర్మ, అమ్మనబోలు వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగులో అంబేద్కర్ 13 జ్ఞానమాల కార్యక్రమం

బీబీనగర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)

:మండలంలోని కొండమడుగు గ్రామంలో గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాడిగళ్ళ బాబురావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 13వ జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఉప సర్పంచ్ కనకబోయిన గోపాల్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి ,మాజీ ఎంపిటిసి దేశం ముత్యాలు గౌడ్, ఎంఆర్పిఎస్ బీబీనగర్ మండలం మాజీ అధ్యక్షులు చిన్నగల్ల అశోక్ ,దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ బుశపాక మల్లేష్, దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు మంద శ్రీశైలం,మాజీ వార్డు సభ్యులు కడెం పాండురంగం, గ్రామ పెద్దలు ఎర్రలి బిక్షపతి గౌడ్, పెంటబోయిన పెంటయ్య, ప్రజా నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్, పొన్న మహేష్,పద్మ వెంకటేష్ ఎంఆర్పిఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మంద అశోక్,గోపి లక్ష్మ ణ్, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మంద ఉప్పలయ్య, చిన్నగల్ల లక్ష్మీ ృ నారాయణ , కాడిగల్ల భూపాల్,మంద మాధవవులు, ఎంఆర్పిఎస్ నాయకులు మంద భాస్కర్, శివగల్ల రాజు, శివగల్ల ధన్ రాజు మొల్గరం భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి ఆధునీకరణకు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

బెల్లంకొండ వెంకటేశ్వర్లు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

రామన్నపేట, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 5 లక్షల కుటుంబాల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత వృత్తిలో ఉపాధి ఆధునికరణకు 5 వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల మూడవ మహా సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.తరతరాల నుండి కల్లుగీత వృత్తి చేస్తూ ప్రభుత్వానికి వేలాది కోట్ల రూపాయల పన్నులు చెల్లిస్తున్నా కానీ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. అతి ప్రమాదకరమైన కల్లుగీత వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా ప్రమాదాలు నివారించుటకు సేఫ్టీ కిట్లు అందించాలని కోరారు.స్వయం ఉపాధి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు.ప్రభుత్వ లిక్కర్ పాలసీ వలన రోజు రోజుకి వృత్తి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం లిక్కర్, బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారిస్తూ గీత కార్మికుల వృత్తిని, ఉపాధిని దెబ్బతీస్తుందని తెలిపారు.ప్రతీ సొసైటీకి 5 ఎకరాల భూమిని కేటాయిస్తూ, కల్లు అమ్ముకాల కోసం మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా నందనంలో నీరా తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమను త్వరగా ప్రారంభించి యువతి, యువకులకు, కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించాలని, కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతి ఒక్కరికి మోటార్ బైక్ లు ఇవ్వాలని, కల్లుగీత వృత్తిదారులకు గీతన్న బంధు పేరుతో 10 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ఐదు వేలకు పెంచాలని, మెడికల్ బోర్డు నిబంధన తొలగించాలని, అర్హులైన వారందరికీ సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు . కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాని బోల్ల గాని జయరాములు మాట్లాడుతూ సొసైటీ కి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ,బెల్టు షాపులను నిరోధించాలని, సొసైటీలో కమిటీ భవనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియోను తక్షణమే విడుదల చేయాలన్నారు, కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, కుటీర పరిశ్రమకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈమహాసభలో రాష్ట్ర నాయకులు రాగిరి కృష్ణయ్య, గాజుల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బావుండ్లపల్లి బాలరాజు ,జిల్లా నాయకులుఎర్ర రవీందర్, కూ నురు మల్లేశం, ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయి, మండల నాయకులు మునుకుంట్ల లెనిన్, తాళ్లపల్లి జితేందర్ తూర్పునూరు శ్రీనివాస్, బైరు రామకృష్ణ, ఆకిటి శ్రీను, పబ్బతి జాంగిర్, గంగదేవి అంజయ్య, పబ్బతి అంజనేయులు, కొమ్మగోని అశోక్ గౌడ్, వలసం కనకయ్య, ఎర్ర కాటమయ్య, తాటిపాముల నవీన్, అంతటి దశరథ ,లగ్గొని యాదయ్య, ఎర్ర వెంకటేశం, బైరు శంకరయ్య, పందుల శ్రీను, తాటిపాముల లింగయ్య, గంగాదేవి జమ్మయ్య, గంగాదేవి అంజయ్య, గంగాపురం కాటమయ్య, బొడిగె ఆంజనేయులు , గుండాల యాదయ్య ,తాళ్లపల్లి దుర్గయ్య ,కంభంపాటి శ్రీకాంత్, కప్పల రాజయ్య, కొన్ని అశోకు, వలసం కిష్టయ్య, కొన్ని అంజయ్య, గడ్డమీది సత్తయ్య,నాతి రమేష్తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి




## ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి పై కార్యచరణ రూపొందించాలి

బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శిజక్కినగేష్

బీబీనగర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):



ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన జాబ్ క్యాలెండర్ హామీ ప్రకారం ఆరు మాసాలలోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ నిరుద్యోగ భృతి కిఅవసరమయ్యే కార్యాచరణ రూపొందించాలని బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ ప్రభుత్వానికి కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన విద్య వైద్య రంగాల్లో కలిపి దాదాపుగా 40 వేల పోస్టులు ఖాళీలు న్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాల యూనివర్సిటీ ఉపాధ్యాయులు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది ఆస్పత్రిలో పోస్టు లు ఖాళీ ఉండటం వల్ల ఈ రంగాల్లో తీవ్ర సంక్షోభం లోకి నెట్టబడ్డాయని అన్నారు.రోజురోజుకు నిరుద్యోగ యువత వయస్సు పెరిగిపోతున్నదని, ఇంటికి వెళ్ళ లేక హైదరాబాద్ లో ఉండలేక పెండ్లిలు చేసుకోలేక చదువుపై మమకారం చంపుకోలేక సతమతమవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ నిరుద్యోగులు అగ్రహం చూపిస్తే రాష్ట్రంలో ఆ పార్టీ పత్త ఉండదని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి డిమాండ్ చేశారు.గత కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు పెట్టిన పరీక్షలకు ఫలితాలు ఇచ్చారు తప్ప అంతకుమించి కాంగ్రెస్ ప్రభుత్వం ఒరగ బెట్టిందేమి లేదని అన్నారు. నిరుద్యోగ యువకులు గగ్గోలు పెడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవసరం ఉంటే నిరుద్యోగులతో బస్సు యాత్ర చేయిస్తారని, నోటిఫికేషన్లపై కేసులు పెట్టిస్తారని విమర్శించారు. దొంగ హామీలు ఇచ్చి వాటిని నమ్మించడానికి ఢిల్లీ నాయకులను గల్లికి తీసుకొస్తారని, అధికారంలోకి వచ్చినాక ఉద్యోగులని అడిగితే మాత్రం కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల భర్తీ నిరుద్యోగ భృతిపై కార్యాచరణ రూపొందించి నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు.

## మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద ఆడపడుచుల అన్న ప్రసాద వితరణ



బీబీనగర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):

మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోగల శ్రీ మంగళ్ళ మైసమ్మ దేవాలయం వద్ద గ్రామానికి చెందిన గౌడ సామాజికవర్గానికి చెందిన ఆడపడుచులందరూ కలిసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీస బాలమణి, రంగ పద్మ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, మంగమ్మ, రాణి, సబితా, అంజమ్మ, విజయలక్ష్మి ృ, బుజ్జి, సబిత, భవాని, అనిత, మోనిక, రాణమ్మ, స్వప్న, రాణి, అపూర్వ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్‌లో ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీపై వర్క్‌షాప్

బీబీనగర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త :

_ బీబీనగర్ ఎయిమ్స్ లో వర్క్ షాప్ నిర్వహించినట్టు ఎయిమ్స్ వైద్యులు తెలిపారు. ఈ వర్క్‌షాప్ భారతదేశంలో మినిమల్లీ ఇన్వాసివ్ స్పైన్ సర్జరీ శిక్షణను ముందుకు తీసుకెళ్లడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని రెండు రోజుల వర్ షాప్ వెన్నెముక శస్త్రచికిత్సలో ప్రముఖ నిపుణులతో పాటు ప్రముఖ జాతీయ అధ్యాపకులను ఒకచోట చేర్చి, లోతైన ఉపన్యాసాలు, ప్రత్యక్ష ప్రదర్శనలు, కాడవెరిక్ హ్యాండ్స్ఆన్ శిక్షణను అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో యువ సర్జన్లు శిక్షణార్థులకు ఆధునిక ఎండోస్కోపిక్ పద్ధతులను నేర్చుకోవడానికి, ఇది వారి క్లినికల్ నైపుణ్యం, విద్యా జ్ఞానాన్ని పెంచుతుందన్నారు. ఎయిమ్స్ రిషికేశ్‌లోని ఆర్థోపెడిక్స్ అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ పంకజ్ కంద్వాల్, ఎయిమ్స్ ఢిల్లీలోని అదనపు ప్రొఫెసర్ డాక్టర్ వివేక్ శంకర్ వంటి ప్రఖ్యాత నిపుణులు శిక్షణా కార్యక్రమంలో పాల్గొని తమ తమ సూచనలు అందజేసారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకుమార్ సూర, డాక్టర్ గౌరవ్ చావ్లే, డాక్టర్ కౌస్తుభ్ అహుజా, డీన్ ఆఫ్ అకడమిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అభిషేక్ అరోరా, ఆర్థోపెడిక్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, పాల్గొన్నారు.



## క్రీడాకారులకు సన్మానం

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



:భువనగిరి శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ క్రీడాకారులు గోనూరు శ్రీనివాస్, గజ్జి ఐలయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గోనూరు శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా నుండి సివిల్ సర్వీస్ పోటీలలో పాల్గొని డిస్కస్ త్రో లో బంగారు పతకం సాధించడం, గజ్జి ఐలయ్య మోడల్ స్కూల్ లోతుకుంట వ్యాయామ ఉపాధ్యాయునిగా పనిచేస్తు వలిగొండ మండలం ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకున్న సందర్భంగా వారిని శాంతి స్పోర్ట్స్ సభ్యులు సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు బోదాసు పాండురంగం, ఎండి యూసుఫ్, అంబోజు అనిల్ కుమార్, మామిళ్ళ కుమార్, మాటూరి వినోద్, మాదాసు వినోద్, జెగిని నవీన్ పాల్గొన్నారు.

## సంఘ పటిష్టతకు కృషి చేస్తా

మిర్యాలగూడ. సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):

దివ్యాంగ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక షాబునగర్ ప్రాథమిక పాఠశాలలో సంఘం జిల్లా ఇన్చార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల సురేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాలి వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి ఎన్నికలఅధికారులుగా వ్యవహరించారు. వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులుగా చనుమోలు లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శిగా బంటు నాగేందర్ లతోపాటు ఇతర కార్యవర్గ సభ్యుల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చనుమోలు లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగులు పనిచేసే ప్రదేశాల్లో ఎదుర్కొన్నటువంటి సమస్యల పరిష్కారం, ప్రభుత్వం నుండి వారికి రావాల్సి న వసతి సౌకర్యాలు కొరకు అందరి సహకారంతో జిల్లా శాఖ తరపున పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో వలు డివిజన్ మండలాల బాధ్యులు రుద్రాక్షి శీనయ్య, షేక్ సయ్యద్ హుస్సేన్, సైదాచారి, నాగభూషణాచారి, జానయ్య, నరిత, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.






## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మిర్యాలగూడ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం అవంతిపురంలో మస్జిద్ అరాఫత్ పర్యవేక్షణలో ఉన్న ఈద్ గాహ్ లో రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవంలో భాగంగా ఆదివారం ముస్లింలు మొక్కలు నాటారు. మస్జిద్ కమిటీ బాధ్యులు సుమారు 250 మొక్కలు కొనుగోలు చేసి నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని. గతంలో సుమారు 2000 మొక్కలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నాటడం జరిగిందన్నారు. నాటిన మొక్కలు సంరక్షణ బాధ్యత చేపట్టామని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. హఫీజుద్దీన్(పాషా) ఎండి. మహబూబ్ అలీ (బాబా). ఖుర్బాన్ అలీ, సోని సమద్, కుర్బాన్ అలీ, ఎండి.మొయినుద్దీన్, జమాత్ పాషా భాయ్, ఖాజా హమీదుద్దీన్, ఖాజా నాజీముద్దీన్, ఎండి. అస్లాం, ఎండి.నాహిద్, ఎండి.ముజీబ్, పర్వేజ్, జహంగీర్ అలీ, వెంకన్న పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

మాడుగులపల్లి, సెప్టెంబర్ 14(ప్రభాతవార్త

గజలాపురం గ్రామానికి చెందిన సింగం యాదగిరి (37) జీవనోపాధి నిమిత్తం నల్లగొండలోని పానగల్ చెరువులోచేపలు పట్టే క్రమంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులకు తెప్ప బోల్తాపడి మరణించినట్లు, కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 50కేజీ ల బియ్యం అందజేత

మిర్యాలగూడ. సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



పట్టణం లోని 6వ ఇందిరమ్మ కాలనీలో తంగెళ్ళ వెంకటేశ్వర రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం వారి కుటుంబ సభ్యులను వార్డు మాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాస్ దంపతులు పరామర్శించారు. ఈ సందర్భంగా అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దశదిన కర్మ కోసం 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ సభ్యులు వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

కీసర సంతోష్ రెడ్డి

మోతె, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త.

.పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు.ఆదివారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు రూ.16,02,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినట్లు పేర్కొన్నారు. పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవడంలో ఎదుర్కొనే కష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పందిళ్లపల్లి పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, నాయకులు గుండ్ల లక్ష్మ రెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, శివరంజాన్ రెడ్డి, గడ్డం రామ్ రెడ్డి, లింగయ్య, లకముడు తదితరులు పాల్గొన్నారు.



## స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి

రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు

మిర్యాలగూడ. సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని పి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడ లో ఏర్పాటు చేసిన సంఘం జిల్లా కమిటీ సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకంపై ఆధారపడి ఉన్నత చదువులు చదువుతున్నారని, అలాంటి సంక్షేమ పథకాన్ని ఎత్తివేసే కుట్రలను ప్రభుత్వం మానుకోవాలన్నారు. గత ఐదేండ్లుగా ఎనిమిది వేల కోట్లకు పైగా బకాయిలు చెల్లించక పోవడం విద్యకు దూరం చేసే కుట్రలో భాగం అన్నారు. తక్షణమే ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ ల తో పాటు డిగ్రీ, పీజీ, ఇతర కోర్సులలో చదువుతున్న లక్షలాది విద్యార్థుల భవిష్యత్ దృష్టి లో ఉంచుకొని తక్షణమే చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమం లో కన్వీనర్ మచ్చ వంశీ, కో కన్వీనర్ నల్లగంతుల అజయ్, డివిజన్ కన్వీనర్ వరికుప్పల రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో ఘనంగా మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

తుంగతుర్తి. సెప్టెంబర్ 14. (ప్రభాతవార్త



సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు తుంగతుర్తిలో మెయిన్ రోడ్డుపై అలాగే దామోదర్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ నాయకులు నాగెల్లిఅరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అనునిత్యం కృషి చేసిన గొప్ప నాయకుడు దామోదర్ రెడ్డి అని అన్నారు. అనునిత్యం కార్యకర్తలకు అండగా ఉంటూ ఆపదలో ఉన్నవారిని ఆదుకుని అటు పార్టీని క్యాడర్ను ఎల్లవేళలా కాపాడిన వ్యక్తి దామోదర్ రెడ్డి అని అన్నారు. దామోదర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు .ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నరసయ్య తిరుమలప్రగడ కిషన్ రావు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మద్ది కృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ఉప్పుల రాంబాబు లతోపాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

మోతె, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త..



పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు.ఆదివారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు రూ.16,02,500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినట్లు పేర్కొన్నారు. పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవడంలో ఎదుర్కొనే కష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పందిళ్లపల్లి పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, నాయకులు గుండ్ల లక్ష్మ రెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, శివరంజాన్ రెడ్డి, గడ్డం రామ్ రెడ్డి, లింగయ్య, లకముడు పాల్గొన్నారు.


## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త):

మాజీ మంత్రి సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదినం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గొప్ప పండుగని ప్రజలందరూ కూడా ఎంతో సంతోషంగా సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో దామన్న పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సూర్యాపేట కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాం రెడ్డి దామోదర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన కొండంత అండగా నిలిచారని, తన సుదీర్ఘ రాజకీయ జీవితమంతా కాంగ్రెస్ పార్టీలోనే ఆయన గడిపి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, కుంభం రాజేందర్, సాజిద్ , ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల యూరియా సమస్య తీర్చలేని ప్రభుత్వం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాత వార్త :*



తెలంగాణ రాష్ట్రంలో యూరియా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం సరిపడా యూరియా అందించి పరిష్కరించలేకపోతుందని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఖరీఫ్ పంటల సాగు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష ్యల్ల ముందు చూపులేనితనం వల్ల రైతులకు యూరియా దొరకక రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎరువుల కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగే అగచాట్లు తప్పడం లేదని అన్నారు. ఉమ్మడి జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో హుజూర్నగర్ నియోజకవర్గానికి సంబంధించి వివిధ మందుల కంపెనీల నుండి రైల్వే వ్యాగన్ల ద్వారా సరఫరా చేయబడిన అధిక భాగం సుమారు 70!! యూరియా మార్క్ ఫెయిడ్ ద్వారా వ్యవసాయ సహకార సంఘాలకు మన గ్రోమోర్ మరియు ఆగ్రోస్ కేంద్రాలకు సరఫరా చేయుచుండగా మిగిలిన సుమారు 30 శాతం యూరియాను 50కి మందికి పైగా డీలర్స్ 200 పైగా షాపులు ఉన్నప్పటికీ వారందరికీ యూరియా అమ్మే అవకాశం ఇవ్వకుండ కేవలం ఐదుగురు డీలర్స్ కు మాత్రమే యూరియా అందిస్తూ పరోక్షంగా అధికార యంత్రాంగమే యూరియా బ్లాక్ మార్కెట్ లో అమ్ముకునే అవకాశం కల్పిస్తుంది అన్నారు బ్లాక్ మార్కెట్ ద్వారా పక్క దారి పడుతున్న యూరియాను అరికట్టి రాష్ట్ర రైతాంగానికి అందించవలసిన బాధ్యత కలిగిన సీఎం,మంత్రులు అచేతనంగా ఉండి చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు కొందరు ప్రైవేట్ డీలర్స్ యూరియాను బ్లాక్ చేసి తమ ఏజెంట్ల ద్వారా గ్రామాలకు తరలించి అక్కడ రైతాంగానికి అధిక రేట్లకు 500 నుండి 650 రూపాయల వరకు అమ్ము కుంటూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వం లో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు రాష్ట్రంలో ఎటువంటి రైతులకు ఎరువులు, విత్తనాలు, కరెంటు నీళ్ల కొరత లేకుండా పాలన నిర్వహించిన విషయం గుర్తు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నాయకత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తెలంగాణలోనే అధిక వరి పండించిన జిల్లా గా కీర్తికెక్కిందన్నారు. నేడు రేవంత్ రెడ్డి పాలన లో మేలై న విత్తనాలు, యూరి యా, కరెంటు లేక రైతులు అల్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసు కొని నియోజకవర్గం లో యూరియా కొరత లే కుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ మాజీ సర్పంచులు అద్దంకి సైదేశ్వర రావు, గల్లా సైదులు, షేక్ అలీ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, కట్టా సతీష్ కుమార్ మల్లెపల్లి నరసింహారావు మండల నాయకులు ఎండి ముజీబ్ తోట బిక్షం గండు సైదులు కడియాల రమేష్, తోట నరసింహారావు తది తరులు పాల్గొన్నారు




## పోలీస్ ఈగల్ శాఖ ప్రశంసా పత్రం అందుకున్న వీరవెల్లి


*నేరేడుచర్ల సెప్టెంబర్ 14 ప్రభాతవా*



ఇంపాక్ట్ క్లబ్ నేరేడుచర్ల హరివిల్లు శాఖ యాంటీ నార్కోటిక్స్ సోల్జర్ వీరవల్లి శ్రీలత తెలంగాణ ఈగల్ ఫోర్స్ ప్రశం సాపత్రం అందుకున్నారు.తెలంగాణ ఈగల్ ఫోర్స్ హైదరాబాదులో నిర్వహించిన యాంటీ నార్కోటిక్స్ అవగాహన కార్యక్రమంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే నష్టాలు యువత మత్తుకు బానిసై తమ జీవితాలను అస్తవ్యస్తం చేసుకుంటున్నారని దాని నుండి ప్రతి ఒక్కరిని కాపాడుకోవడం కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ కృషిచేయాలని చైతన్య పరుస్తూ ప్రసంగించడమేకాకుండా స్థానికంగా అనేక విద్యాసంస్థలలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే నష్టాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించినందుకు ప్రశంసా పత్రానికి ఎంపిక కాగా హైదరాబాదులో కత్రియ హోటల్లో జరిగిన ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సంతోష్ కుమార్, యాంటీ నార్పొటిక్ ఇంచార్జ వీరమల్ల శ్రీధర్ ఇంపాక్ట్ అడ్వైజర్ శ్రీనివాస్, సోను , ఇంపాక్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామచంద్రుడు , ఇంపాక్ట్ నేషనల్ ట్రైనర్ మమత తదితరులు పాల్గొన్నారు.

## వెలిదండ గ్రామ యువతి జాతీయ స్థాయిలో ప్రతిభ

*గరిడేపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన వెలుగూరి పావని జాతీయస్థాయిలో ప్రతిభను చాటింది. ఆదివారం ప్రకటించిన ఐసిఐఆర్ పీజీ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో ఆమె ఆల్ ఇండియా ర్యాంక్ 88, బీసీ కేటగిరీలో 52వ ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటుకుంది. ప్రస్తుతం పావని అరుణాచల్ ప్రదేశ్‌లో అగ్రికల్చర్ చదువుతోంది. పీజీ ప్రవేశ పరీక్షలో జాతీయ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు వెంకట నర్సింహా రావు, కవిత తో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి పేరు ప్రతిష్టలు తెచ్చిన పావని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షి ంచారు.

## యూరియాను పంపాలంటూ అధికారులకు గన్ మెన్ ఫోన్ .ఆగ్రహించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్..ఎస్పీకి ఫిర్యాదు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ఎమ్మెల్యే గన్ మేన్ ఎమ్మెల్యే పి ఏ అంటూ జిల్లా వ్యవసాయ అధికారులకు టోకరా ఇచ్చి ఏకంగా ఓ లారీ లోడ్ యూరియాను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆగ్రహించి విషయాన్ని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో గన్మెన్ వ్యవహార శైలిపై విచారణ జరుగుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వద్ద గన్ మేన్ గా పనిచేస్తున్న నాగు నాయక్ వారం క్రితం మార్క్ ఫెడ్ డిఎం కు ఫోన్ చేసి తాను ఎమ్మెల్యే బిఎల్ఆర్ పి ఏ నని, సార్ బిజీగా ఉన్నాడని ఓ లారీ లోడ్ యూరియా కావాలని కోరాడు. డిఎం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సమాచారం ఇవ్వగా ఓ లారీ లోడ్ యూరియాకు ఇండెంట్ ఇచ్చినట్లు సమాచారం. దీంతో లారీ లోడ్ యూరియా మాడుగుల పల్లి మండలం కుక్కడం ఎన్ డి సీఎస్ సొసైటీకి పంపినట్లు తెలిసింది. కాగా మరుసటి రోజు యూరియా కొరత తీర్చేందుకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ నేరుగా జిల్లా అధికారులకు ఫోన్ చేయడంతో, పిఏ అంటూ ఫోన్ చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై పూర్తిగా ఆరా తీసిన ఎమ్మెల్యే గన్మెన్ చేసిన పనికి ఆగ్రహం వ్యక్తం చేసి, తన వద్ద విధులు నిర్వహించాల్సిన అవసరం లేదంటూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారని సమాచారం. సీరియస్ గా తీసుకున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్ గన్ మెన్ నాగు నాయక్ వ్యవహార శైలి పై పూర్తిగా విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. కాగా ఈ వ్యవహారంపై వ్యవసాయ అధికారులను వివరణ కోరగా మార్క్ ఫెడ్ నుంచి ఒక్క బస్తా యూరియా కేటాయింపు జరగాలన్న అనేక నిబంధనలు ఉన్నాయని, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ యూరియా పక్కదారి పట్టలేదని, కుక్కడం రైతులకు అందిందని పేర్కొన్నట్లు సమాచారం. ఈ విషయంపై తన వద్ద ఎలాంటి సమాచారం లేదని ఇన్చార్జ్ ఏ డి ఏ సైదా నాయక్ తెలిపారు. కాగా గన్ మేన్ నాగు నాయక్ ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల విషయంలో కూడా ఓ యువతీ పేరిట ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## 17న లంబాడీ ఆత్మగౌరవ మహా ర్యాలీ

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 17న లంబాడీ బంజారా ఆత్మగౌరవ మహా ర్యా లీ లో అధిక సంఖ్యలో లంబాడీ సోదర సోదరీమణులు పాల్గొని జయప్రదం చేయాలని లంబాడి జేఏసీ నాయకులు పిలుపునిచ్చా రు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో టౌన్ హాల్లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన కులాల, మతా ల మధ్య చిచ్చు పెడుతుందన్నా రు. సింధు నాగరికత కాలంలోనే లంబాడీలు గిరిజనులుగా ఉన్నా రని తెలిపారు. ఎస్టీ జాబితా నుం చి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టు లో పిటిషన్ వేసిన సోయం బాబురావు, తెలగం వెంకట్రావు వెంటనే కేసు ఉప సంహరించుకోవాలని కోరారు. ఎంత మంది వచ్చినా ఎస్టీల జాబితా నుంచి లంబాడీల ను తొలగించలేరని ధీమా వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు పిటిషన్ వెనకాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ముఖ్య నాయకుల హస్త ఉన్న ట్లు ఆరోపించారు. ఈనెల 17 న హుజూర్ నగర్ లో లంబాడి గిరి జన మహా ర్యాలీ నిర్వహించి తమ తడాఖా చూపుతామని తెలిపారు ఈ కార్యక్రమం లో గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయ వాది నగేష్ రాథోడ్, గరిడేపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్య క్షులు గుగులోత్ కృష్ణ నాయక్ మాజీ జడ్పీ టీసీ జగన్ నాయక్, జి ఏ ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్య క్షులు గుగు లోత్ డాక్టర్ మోహన్ రావు నాయక్, అజ్మీరా నాగరా జు నాయక్,ళీగి సెల్ నియోజక వర్గ అధ్యక్షులు శ్రీను నాయక్, భూక్యా బాలు నాయక్, గుగు లోత్ సందీప్ నాయక్, భూక్యా చంద్రమోళి శంకర్ నాయక్, నాగు నాయక్, గుగులోత్ రాంబాబు నాయక్, నాగరాజు నాయక్ భాష్య నాయక్ సిపాయి నాయ క్, ధారవత్ నర్సింహా నాయక్, బాణావత్ నాగరాజు నాయక్, బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్, నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కార్మిక వ్యతిరేక బిజెపి మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదు

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

కేంద్రంలోని కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ టౌన్ లో సి ఐ టి యు శాఖ సమావే శం లో అయన మాట్లాడుతూ దేశంలో కార్మిక శక్తిని నిర్వీర్యం చేస్తున్న కార్మిక బద్ధ శత్రువు నరేంద్రమోడీ ని ఇంటికి సాగ నంపాల్సిన సమయం దగ్గర పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డు పరిరక్ష ణ ధ్యేయం గా పనిచేయాలని కార్మికులకు ప్రమాదవశాత్తు చని పోతే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వా లని కోరారు. కేంద్రం కార్మికుల పని గంటలు పెంచే విధానం సరైంది కాదని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభు త్వాన్ని ఆయన డిమాండ్ చేశా రు. ఇంటి తిరుపయ్య అధ్యక్షత న జరిగిన ఈ సమావేశం లో చింతకాయల శీను, చింతల వెంకటమ్మ మోదాల గోపమ్మ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో పోరాడాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో పోరాడాలని సిపిఐ రాష్ట్ర కార్యవ ర్గ సభ్యులు గన్నా చంద్ర శేఖర్ అన్నారు. ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హుజూర్ నగర్ లోని అమరుల స్తూపానికి నాయకులు నివాళులర్పించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం నవాబుల నిరంకుశ పాలన, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశంలోనే అతిపెద్ద పోరాటం అన్నారు. 1946 నుండి 1951 వరకు తెలంగాణ ప్రాంతంలో జరిగిన సాయుధ పోరాటంలో ఎందరో కమ్యూనిస్టు సోదరులు అమరులయ్యారని తెలిపారు. అమరుల త్యాగాలతోనే తెలంగాణకు విముక్తి లభించి స్వేచ్ఛ, సమానత్వం సాధ్యమైంది అన్నారు. సిపిఐ పట్టణ కార్యద ర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమం లో యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీను,దేవరం మల్లేశ్వరి, కొప్పోజు సూర్యనారాయణ, కందుల వెంక టేశ్వర్లు సోమగాని కృష్ణ, దొంతగాని సత్యనారాయణ, యల్లావుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, జడ వెంకన్న చేన్నగాని సైదులు, యల్లావుల ఉమా పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు కవితకు సన్మానం

*హుజూర్నగర్ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*



హుజూర్నగర్ పట్టణంలోని పదో వార్డు చెందిన వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హుజూ ర్ నగర్ పట్టణం లో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా హుజూర్ నగర్ మండలం అమరవరం జడ్పి హె చ్ ఎస్ పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ప ట్టణాని కి చెందిన బోళ్ళ కవిత కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురా లుగా ఇటీవల జిల్లా స్థాయి లో అవార్డు రావడం పట్ల హర్షం వ్య క్తం తెలిపి కమిటీ తరఫున శాలు వా తో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ వినాయక కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:





యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నృసింహస్వామి క్షేత్రాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో కొండపై రద్దీ నెలకొంది శని,ఆదివారం వరుస సెలవుల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఉభయ క్యూలైన్లలో రద్దీనెలకొంది.వేలమంది భక్తులుస్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం,తొమ్మిది గంటలకు సాయంత్రం నాలుగు గంటలకు బ్రేక్ దర్శనం, ప్రతి ప్రతినిత్యం నిర్వహించడం జరుగుతుంది.మధ్యాహ్నం రాజభోగం ఆరగింపు,సమయాల్లో ఉభయ క్యూలైన్లలో భక్తులు సుమారు మూడు గంటలు వేచి ఉన్నారు.ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రోజువారీ రూ.ముప్పై ఐదు లక్షల,నలభై వేల నూట ఇరవై ఆరు రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్.వెంకట్రావు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుర్కపల్లి ,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-11 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను వేదికపైకి ఆహ్వానించి,శాలువాతో సన్మానించి,పుష్ప గుచ్చాన్ని అందజేశారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరికి ఒకరు పరిచయం చేసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాలలో చిన్ననాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమాచార్యులు,మక్సుద్దీన్,మనోజ్ కుమార్, మల్లేశం, చిత్తరంజన్, రాజు,వసంత,సుజాత,గీత,పుష్పలత,వసంత పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్కారమే నిజమైన సంపద అని

ఆలేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



భాగవతం మానవాళిలో సంస్కారాన్ని పెంపొందించే అరుదైన గ్రంథమని ప్రముఖ ప్రవచనకారులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి అన్నారు. కొలనుపాకలోని శ్రీ మాతా పితృ గోక్షేత్రంలో జరుగుతున్న భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞంలో ఆయన ప్రవచనం చేశారు. భాగవత సప్తాహంలో భాగంగా ఆదివారం హైదరాబాద్ కు చెందిన బాలవిహార్‌దేవీ గ్రూప్ వారు భగవత్ గీత పారాయణ చేశారు.పులి సీతారామ శర్మ ఆధ్వర్యంలోని వేదపండితులు భాగవత మూలపారాయణ చేశారు. ఆరోగ్యం కోసం మహా సౌర హోమం, వివాహం కోసం స్వయంవర పార్వతి హోమం నిర్వహించినట్లు గోక్షేత్రం అధ్యక్షులు బిజుమళ్ల బిందుమాధవ శర్మ తెలిపారు.

## కెనడాలో ఘనంగా శ్రీ లక్ష్మీనృసింహస్వామి కల్యాణోత్సవం

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



కెనడాలో వాంకోవర్ నగరంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి కల్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవం గా నిర్వహించారు. తెలంగాణ కెనడా అసోసియేషన్ టిసిఎ ఆహ్వానం మేరకు ప్రభుత్వ అనుమతులతో ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు.ఆలయ ఏఈవో గజవెల్లి రఘు,దేవస్థానం రిటైర్డ్ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీనరసింహాచార్యులు కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో హిందూ ధర్మ ప్రచారకులు తెలంగాణ కెనడా అసోసియేషన్ ద్వారా అక్కడి తెలుగు వారితో సహా కెనడా ప్రజలు కళ్యాణోత్సవంలో ప్రత్యక్షంగా తిలకించి పులకించిపోయారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మరువలేనిది

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

మోటకొండూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించిందని, అమరుల త్యాగాలు మరువలేనివని భారత కమ్యూ నిస్టు పార్టీ సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంతోపాటు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, కాటపల్లి, చాడ, గ్రామాలలోని ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కొరియర్లుగా పనిచేసి నేలకొరిగిన కామ్రేడ్ల. కామ్రేడ్ రెడ్డి కట్టి శేషయ్య ,స్తూపం, శనిగరం సత్తయ్య, పేరే బోయిన పెంట రాజయ్య , కొమ్ము గాని స్వామి, బండి జగన్నాథం, మచ్చ శ్రీహరి , ఎలగందుల శ్రీరాములు, వారి స్తూపాల వద్దకు వెళ్లి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రేగు సిద్దయ్య, బండి అనసూయ కొమ్మ గాని లక్ష్మి ని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారా యణ మండల పార్టీ కార్యదర్శి గాదే గాని మాణిక్యం, సహాయ కార్యద ర్శిలు ఆలేటి బాలరాజు, ముసుకు పెంటారెడ్డి, కార్యవర్గ సభ్యులు బొల్ల శ్రీనివాస్, బిరకాల మల్లేష్, పల్లె వెంకన్న మంచాల రాధమ్మ, పసుపుల నరసింహ, రేగు సిద్దయ్య, జివిలికలపల్లి పాండు, బీరకాయల మధుసూధన్, గాని వెంకన్న, చొప్పరి సోములు, రేపాక నరసిం హ, మచ్చ సూర్యనారాయ ణ, లక్ష్మీనారాయణ, నల్ల రాములు, జివిలికపల్లి గణేష్, రేపాక ఉమా, ఎండి యూసుఫ్, మంచాల పద్మ, దూశెట్టి అందాలు,ఆడపు లక్ష్మి, మంచాల సుగుణ, బండి అనసూ య, గొట్టిపాముల సునీల్ కుమారు, సిద్దుల కుమారస్వామి, రేగు యాద య్య, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృత పాఠశాల తులసి కాటేజ్ వద్ద వున్న నూతన భవనాలలోకి మార్చాలి

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:

శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంస్కృత పాఠశాల శిల్ప కళాశాల భవనంను ఆదివారం సిపిఐ నాయకులు పరిశీలించారు.ప్రస్తుతం దేవాలయం నిర్వహిస్తున్న సంస్కృత పాఠశాల భవనం ముప్పై సంవత్సరాల క్రితం అదనపు తరగతి గదుల కోసం నిర్మాణం చేసిందని ప్రస్తుతం భవనం పూర్తిగా వర్షం నీరు నిలిచి కూలడానికి సిద్ధంగా ఉందని సంస్కృత పాఠశాలను తులసి కాటేజ్ వద్ద గల భవనాల్లోకి మార్చాలని సిపిఐ బృందం సభ్యులు వ్యాఖ్యనించారు తరగతి గదులలోకి నీరు రావడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘ ప్రాంతాల నుండి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయం సన్నిధిలో విద్యను అభ్యసించడానికి వచ్చారన్నారు. పేద కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసిస్తుంటే వారికి సరైన వసతి ఏర్పాటు చేయవలసిన



దేవాలయం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు.అనంతరం దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎస్ వెంకట్రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్, సిపిఐ కార్యదర్శి బబ్బురి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్,సహాయ కార్యదర్శి పేరబోయిన బంగారి,కార్యవర్గ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఆరె పుష్ప, కోకల రవి, గుండు వెంకటేష్, అనంతుల నరసింహ మోనకుంట్ల నరసమ్మ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.




## తీన్మార్ మల్లన్న తో కలిసి బీసీల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాం

రాజాపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



తీన్మార్ మల్లన్న తో కలిసి బీసీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని బీసీ సంఘం నాయకులు పాండవుల భరత్ గౌడ్ అన్నారు.హైదరాబాద్ లోని బిసి జె.ఏ సి రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ,తెలంగాణ బిసి పొలిటికల్ జె.ఏ సి కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ లని ఆదివారం బిసి యవ నాయకులు పాండవుల భరత్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అదే విధంగా మల్లన్న నాయకత్వంలో రాబోతున్న పార్టీలో తాము కూడా బాగస్వామ్యం అవుతామని వారు అన్నారు.ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడతూ బిసి యువత అంతా ఐక్యమై బిసి రాజస్థాపన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జె.ఏ సి సమన్వయకర్త బందారపు నర్సయ్య, యువ నాయకులు రాజు,సునీల్,భార్గవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎన్ ఏఫ్ బి ఎస్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంచడం అసమంజసం

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:



దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న కుటుంబాలలో కుటుంబ పెద్ద మరణిస్తే కేంద్ర ప్రభుత్వం అందించే నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్‌గౌడ్ ఆరోపించారు.ఆదివారం యాదగిరిగుట్ట లో బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కుటుంబంలో పెద్దమనిషి చనిపోతే ఆ కుటుంబ సభ్యులకు ఎన్,ఎఫ్,బి,ఎస్ కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ఉద్దేశ్యంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తుందని చెప్పారు లబ్దిదారులకు అందాల్సిన చెక్కులను అధికారులు కాంగ్రెస్ నాయకులు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ప్రచారం చేసుకుంటు ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేస్తున్నారని గోపగాని ప్రసాద్ గౌడ్ ఆరోపించారు.అధికారులు కూడా కాంగ్రెస్ కార్యకర్తల లాగా పని చేస్తున్నారని,ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా లేదని చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కర్రె శ్రీకాంత్,పట్టణ కార్యదర్శి పలుగుల సురేష్,బండకింది సాయి,కర్రె శ్యామ్ కుమార్, గడ్డమీది శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వీసు క్రమబద్ధీకరించాలి

నడిగూడెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:

సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరించాలని ఉద్యోగుల సంఘాల నాయకులు కోరుతున్నారు. ఏళ్ల తరబడి పని చేస్తున్నప్పటికీ సర్వీసు క్రమబద్ధీకరించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర శిక్షను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరుతున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న సిఆర్పిలకు రవాణాభత్యం కింద నెలకు 3000 రూపాయలు అందజేయాలన్నారు. గతంలో ఆందోళన చేపట్టినప్పటికీ ప్రభుత్వము హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. విలువైన సేవలు అందిస్తున్నందున తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

# ఘనంగా జరిపిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

*తిరుమలగిరి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అవరోత్స వాలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్లముల యాదగిరి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1948 సంవత్సరంకు ముందే తెలంగాణ నైజాం సంస్థానం పేరున ఒక ప్రత్యేకమైన రాజ్యాంగంగా ఆనాడు నిజాం రాజు పరిపాలించేవారు. అది నిరంకుశంగా పరిపాలన కొనసాగింది. నిజాం ప్రభు కింద దొరలు, దేశముకులు భూస్వాములు, దేశ్ పాండేలు, లక్షల ఎకరాలు వారి కింద ఉంచుకొని గ్రామాల లో వెట్టి చాకిరి, బానిసత్వం చేయించుకునేవారు. ఎవరైనా వెట్టి చేయకపోతే వారిని గుండాలతో కొట్టించేవారు. మహిళ పైన అత్యాచారం చేసేవారు. ఈ ఇబ్బందులకు కారకైన వారిని గ్రామాల్లో ప్రజలంతా కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్ర మహాసభ పిలుపునందుకొని భూమియే ప్రధానంగా భూమికోసం, బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని ప్రజలంతా గ్రామాల్లో దొరలపై తిరుగుబాటు చేసి ఆయుధాలతో పోరాటాలు చేసినారు. అట్టి పోరాటంలో కౌసల్య దేవి, జన్నారెడ్డి దొరలకు, విసునూరు దొరలకు వ్యతిరేకంగా ధర్మ బిక్షం, భీమిరెడ్డి నరసింహారెడ్డి, దాయం రాజిరెడ్డి, గుంతకండ్ల పిచ్చిరెడ్డి, మూల అనంతరెడ్డి, పోరెళ్ల దాసు, మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, నల్ల నరసింహ తదితరులు అందరూ పోరాటం చేసి ఇక్కడ దొరల నుండి ప్రజలకు విముక్తి చేశారు. వారి పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పంచి 3000 గ్రామాలను గ్రామా రాజ్యాలుగా విముక్తి చేశారు. 4,500 మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు వారి అమూల్యమైన



ప్రాణాలు ను అర్పించారు. ఇలాంటి మహోన్నతమైన పోరాటమును కొంత మంది మతోన్మాదులు హిందువులకు మరియు ముస్లింలకు జరిగిన పోరాటంగా చరిత్రను తప్పుదారి పట్టిస్తూ ఉన్నారు. అందుకనే ఈ పోరాట చరిత్ర భావితరాలకు తెలియజేయుటకు సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ పోరాట అవరోత్స వాలను జరిపి పోరాట చరిత్రను అందరికీ తెలియజేస్తుందని అన్నారు. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు అధిక ధరను పెంచి సామాన్య ప్రజల జీవన విధానం పై పెనుబారం వేస్తున్నారని, రాజ్యాంగపరంగా ఉండవలసిన హక్కులను అనేక చట్టాలను సవరణ చేసి రైతు, కార్మిక చట్టాలను కాల రాస్తున్నారని అన్నారు. కాబట్టి చీలికల చేరిన కమ్యూనిస్టులు అందరూ కలిసి ప్రజాపోరాటాలు నిర్వహించి కమ్యూనిస్టులు ఐక్యతను చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తీపిరాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇక్బాల్, గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గం కార్యదర్శి మనోజ్ కుమార్, సత్తయ్య, బోండ్ల వెంకన్న, కనుక అశోక్, శ్రీరాములు, ఎండి మునిసా, రామస్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*పెన్ పహాడ్, సెప్టెంబర్ 14 ( ప్రభాత వార్త )*

మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిధ వివిధ గ్రామాల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు, మండల కేంద్రంలో జై దామన్న అంటూ నినాదాలు హోరెత్తాయి, బాణాసంచాలు కాల్చి జన్మదినాన్ని సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురేష్ రావు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించగల నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశయ్య,



మండల యువజన సంఘం అధ్యక్షుడు శివ నాయక్, మాజీ జెడ్పిటిసి పిన్నమనేని కోటేశ్వరరావు, అని రెడ్డి వెంకట్ రెడ్డి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి గార్లపాటి, శ్రవణ్ రెడ్డి, చెన్నగాని రాంబాబు గౌడ్, ఒగ్గు రవి, కత్తి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నారాయణ క్షేత్రంలో సౌరా హోమాలు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 14:(ప్రభాత వార్త)*



జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామం అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రానికి ఈరోజు ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం అలంకరణ నిర్వహించడం జరిగింది మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి సౌర హోమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకురారపు రజిత జనార్ధన్ గణపురం నరేష్ కాసపోయిన సత్యనారాయణ యాదగిరి లక్ష్మయ్య అర్చకులు భీం పాండే అంకిత్ పాండే పాల్గొనడం జరిగింది

# ఘనంగా ఫోటోటేక్ ట్రేడ్ షో పోస్టర్ ఆవిష్కరణ

*తిరుమలగిరి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

19,20,21 న హైదరాబాద్ లోని నార్సింగ్ లో జరిగే ఫోటో టేక్ ట్రేడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరుతూ తిరుమలగిరి మండల కేంద్రంలోని చౌరస్తా లో ఫోటో టేక్ టెడ్ షో పోస్టర్ ను ఎస్సై వెంకటేశ్వర్లు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజితో వస్తున్న కెమెరాలతో ఫోటో గ్రాఫర్ దినదినం అభివృద్ధి చెందాలని, మండలంలోని ఫోటో గ్రాఫర్లకు స్థానిక పోలీసులు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా మాజీ కోశాధికారి లాలు, మండల అధ్యక్షులు సుంకరి సుధీర్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి సన్నీ, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, ఉపాధ్యక్షులు పర్శరాములు, కుటుంబ భరోసా ఇంచార్జి అర్జున్, సీనియర్ ఫోటో గ్రాఫర్ లు కిష్టు నాయక్, గంగాధర్, యాదగిరి, అశోక్, వెంకట్, శ్యామ్, శ్రీను, రామేష్, శ్రీను, కుషిల్, రమేష్, హరీష్, జియా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో సనాతన ధర్మ పరిరక్షణ రౌండ్ టేబుల్ సమావేశం

## ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పెద్ద ఎత్తున పాల్గొన్న స్వామీజీలు, పీఠాధిపతులు, గురూజీలు

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*




జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో సనాతన ధర్మ పరిరక్షణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సనాతన ధర్మ పరిరక్షణ అలయన్స్ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట శివాలయాలు, ధార్మిక ఆధ్యాత్మిక సంఘాల ఐక్యవేదిక, స్వామీజీలు, పీఠాధిపతులు, గురూజీల సహకారంతో నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బడుగులు లింగయ్య యాదవ్, గోపగాని వెంకట నారాయణ గౌడ్, జుట్టు కొండ సత్యనారాయణ, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పెద్ద ఎత్తున స్వామీజీలు, పీఠాధిపతులు, గురూజీలు, భక్త బృందాలు పాల్గొన్నారు...

# సూర్యాపేట వార్త



# జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ కు వాటర్ ఫాంటు మైక్ సెట్ బహుకరణ

*తిరుమలగిరి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్లాంట్ ,మైక్ సెట్ ను అందించిన దాతలు మూల అనంత రెడ్డి కుమార్తె శ్రీమతి కోడూరి సరళ దేవి మరియు వాటర్ ప్లాంట్ దాత సంకేపల్లి వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం సంకేపల్లి నరసింహారెడ్డి 400 మంది విద్యార్థులకు సరిపోయే విధంగా 10 కాలాల పాటు దాహార్తిని తీర్చే విధంగా వాటర్ ప్లాంట్ ను బహుకరించారు. ఈ సందర్భంగా కోడూరి సరళ దేవి మైక్ సెట్ ను, వాటర్ ప్లాంట్ ను సంకేపల్లి నరసింహారెడ్డి దంపతులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు దామర శ్రీనివాసులు 196970 పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*తిరుమలగిరి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1969 1970 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 55 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరికొకరు వారి సుఖసంతోషాలను పంచుకున్నారు ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషకరమని చిన్ననాటి జ్ఞాపకాలను స్నేహితులు గుర్తు చేసుకున్నారు తిరుమలగిరి లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి ప్రారంభమైన ఇది రెండో బ్యాచ్ దాదాపు 55 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని వారన్నారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మూల సోమిరెడ్డి నిర్వహించారు ముఖ్య అతిథులుగా ప్రస్తుత జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు అప్పటి తిరుమలగిరి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ దసరా రెడ్డి టీచర్లు ఎండి రైమానాలిటీ విద్యార్థులు కొత్తగట్టు మల్లయ్య మదనాచారి అమృత రెడ్డి మోహన్ రెడ్డి మదనాచారి తదితరులు పాల్గొన్నారు

# దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

*నూతనకల్.. సెప్టెంబర్ 14 ప్రభాతవార్త..*

మాజీ మంత్రి సూర్యాపేట. తుంగతుర్తి .మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం ప్రశాంత్ మేడిపల్లి అశోక్ నెల్లుట్ల మహేష్ లు ఆదివారం మండల పరిధిలోని నెమ్మికల్లోని దండు మైసమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామోదర్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు



## ఘనంగా రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి**

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కస్పరాజు రమేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టైగర్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలకు ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఆర్డీఆర్ 40 ఏళ్ల గా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఆపదలో ఆపన్న హస్తం అందిస్తూ జనహృదయనేతగా చిరస్థాయిగా కార్యకర్తల గుండెల్లో నిలిచారని అన్నారు. 365 రోజులు ప్రజలకు అందుబాటులో ఉండే నేత అని తెలిపారు. ఈ



కార్యక్రమంలో పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా నాయకులు షేక్ రసూల్, నిమ్మనగోటి జానయ్య, పోలేపాక సతీష్, భూక్య మహేష్, సోమ్లా, గడ్డం వేణు, రాజు, సాయి, రవి, వివేక్, రాజేష్, సఫావత్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాపక్షం వేడుకలను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సేవా పక్షం కార్యక్రమాలను నిర్వహించుకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణగౌడ్ అన్నారు. బిజెపి మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం సేవా పక్షం కార్యశాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సేవా పక్షం కార్యక్రమాలను గ్రామ గ్రామాన నిర్వహించుకోవాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు కె.అశోక్, ఊడుగు యాదయ్య, దూడల భిక్షం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, చినుకని మల్లేశం, పొట్టబత్తిని బాలరత్నం, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, పులిగిళ్ల శ్రీనివాసచారి, దిండు భాస్కర్, పబ్బతి శేఖర్, యాస



అశోక్‌రెడ్డి, అల్మాసిపేట గౌతమ్, తోకల మహేందర్‌రెడ్డి, మోరె నాగేష్, బత్తుల మహేష్, అడవయ్య, నరేందర్‌రెడ్డి, వెంకటేశం, వీరప్ప, రవీందర్, వెంకట్‌రెడ్డి, కనకాచారి తదితరులున్నారు.

## కార్యకర్తలకు నాయకులకు అండగా నిలిచిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*

అందరికీ అండగా నిలిచిన నాయకులు మాజీ మంత్రి ఆర్డీఆర్ అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ ఫ్లై ఓవర్ వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఆర్డీఆర్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా నిలిచారన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను, నాయకున్ని గుర్తించి అవకాశాలు కల్పించారన్నారు. అదే విధంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడుగుల నవీన్



కుమార్ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అ లీ, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు**



*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*

సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ ఈ నెల 16న మధ్యాహ్నం 2 గంటలకి కాశీనాథం ఫంక్షన్ హాల్ శ్రీనివాస థియేటర్ పక్కన జరుగు సభకు అధిక సంఖ్యలో జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.. బుధవారం జిల్లా జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయం ధర్మభిక్షం భవనంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు కుటుంబంలో జన్మించిన సుధాకర్ రెడ్డి వారి పెద్దనాన్న తండ్రి వారసత్వంతో ప్రజా ఉద్యమాల వైపు ఆకర్షింపబడినడని 83 సంవత్సరాలు సంపూర్ణంగా జీవించిన ఆయన 2025 ఆగస్టు 22న భౌతికంగా మన నుంచి దూరమయ్యారని అన్నారు. ఆయన కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు విధానాలకు నీతి నిజాయితీగా చివర వరకు అంకితభావంతో పాటుపడిన మహానేత వారి జీవితాన్ని అంకితం చేసిన దాతృమూర్తి చివరకు తన భౌతికాయాన్ని పరిశోధన నిమిత్తం వైద్యశాలకు అప్పగించారని అన్నారు. ఆయన విద్యార్థి, యువజన రైతు కార్మిక పౌర హక్కుల నాయకుడిగా ఎన్నో బాధ్యతలు జాతీయ స్థాయిలో నిర్వహించారని కొనియాడారు. ఈ సంతాప సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంతాప సభకు భారీ నీటిపారుదల శాఖ మాత్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు.. కావున జిల్లా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, పట్టణ కార్యవర్గ సభ్యులు పెంద్ర కృష్ణ, నాయకులు వాడపల్లి వెంకన్న, గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హిందీ భాష నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడైనా బ్రతకవచ్చు

*బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*

:హిందీ జాతీయ భాషని నేర్చుకున్న వారు ప్రపంచంలో ఎక్కడైనా బ్రతకవచ్చని హారిక హై స్కూల్ కరస్పాండెంట్ ఇ. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని హారిక హైస్కూల్లో హిందీ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీ మ్మనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్, ఉపాధ్యాయులు హసీనా బేగం, లావణ్య, అనురాధ, కవిత, లక్షి మ్మ, సుధా, భవ్య, మోనిక, శివాని, భవాని, త్రివేణి విద్యార్థులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్ వార్త



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మొగుదాల యాదయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నారాయణపురంకు చెందిన మాతృదేవోభవ అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి తనవంతు సహాయంగా క్వింటా బియ్యం, నిత్యవసర సరుకులను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామన్నారు.

## పొదిల అనసూయకు ఘన నివాళి

*మోతె, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త..*



.సూర్యాపేటకు చెందిన సీనియర్ అడ్వకేట్ పొదిల ప్రదీప్ తల్లి అనసూయ దశదిన కర్మ కార్యక్రమం ఆదివారం రాఘవాపురం పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నేతలు అనసూయ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, పొదిల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, మాజీ ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుండాల గంగులు కృష్ణ నాయక్, భాషిపంగు సునీల్, కొనకంచి వీరభద్రయ్య, అనంతుల యల్లయ్య, కోడి బండ్లయ్య, తండా మాల్సూ ర్, పజ్జూరి నాగరాజు, రాము, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ కబడ్డి పోటీలకు ఎంపికైన క్రిష్ణవేణి విద్యార్థి మత్యగిరి

*రామన్నపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవామ్తండల కేంద్రంలోని*



క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థి మెడబోయిన మత్యగిరి అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మొదట మండల స్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికై, 13న వలిగొండ మండలం పులిగిల్ల లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు మత్యగిరి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ కబడ్డి పోటీలకు ఎంపికైన మత్యగిరిని, పాఠశాల పి.ఈ.టీ ప్రవీణ్ కుమార్ ను పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె. మణి తో పాటు ఉపాధ్యాయులు రషీద్,మురళి, మల్లేష్, శ్రీనివాస్, ఆలీం, పూనం, ఉమారాణీ, లక్షీ మ్మదేవి, మహాలక్షి మ్మ, లావణ్య, ఫరియా, వినోద, విజయలక్షి మ్మ, శ్రావణి, మమత, కరుణ, చైతన్య, మాధవి, శైలజ తదితరులు అభినందించారు.

# ఆదర్శంగా నిలుస్తున్న ఆ ప్రాథమిక పాఠశాల



**చింతలపాలెం ( ప్రభాత వార్త) సెప్టెంబర్ 14 :**

ఆ పాఠశాలకు వెళితే గోడలపై ఉన్న చక్కటి బొమ్మలు ఆకట్టుకుంటున్నాయి. గేట్లపై వ్రాసి ఉన్న రాతలు లోపలికి రమ్మని ఆహ్వానిస్తున్నాయి. అందులో అడుగు పెట్టగానే పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుటకు వారు పడుతున్న కష్టం, పరిశుభ్రతకు వారిస్తున్న ప్రాధాన్యత కనిపిస్తుంది. ఇదంతా ఏదైనా కార్పొరేట్ పాఠశాల అనుకుంటే పొరపాటే. చింతలపాలెం మండలంలోని కిష్టాపురం గ్రామంలో గల యుపీఎస్ పాఠశాలను తీర్చి దిద్దుతున్న తీరు ఆ గ్రామస్థులను, విద్యార్థులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఒకప్పుడు వసతులు లేని ఆ పాఠశాల ఇప్పుడు అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి వచ్చింది. నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బదులిస్తూ.. చింతలపాలెం మండలం కిష్టాపురం యూపీఎస్ ప్రాథమిక పాఠశాల ఆదర్శంగానిలుస్తుంది. మన ఊరు, మన బడి పనుల్లో భాగంగా.. ప్రధానోపాద్యాయుడు కోకల శాంతయ్య ఉపాధ్యాయ సిబ్బందినీ కలుపుకొని, ఈ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నారు. విద్యార్థులను ఆకట్టుకునేలా స్కూల్ ప్రహరీ గోడలపై బొమ్మలు వేయించారు. ప్రధాన గేటుపై మై స్కూల్ , మై ప్రైడ్ అంటూ ( మా పాఠశాల మాకు గర్వం) అని వ్రాయించిన పదం చాలా ఆకట్టుకునేలా ఉంది. బోర్డులు, పచ్చదనం పరిశుభ్రత, క్రీడా ప్రాంగాణం.. ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కొంతమంది స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు ఏర్పాటు చేయడంతో ఎంతో సుందరంగా పాఠశాలను ఆకట్టుకునేలా చేస్తున్నాయి.అలాగే పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కొళాయిలు తదితర సౌకర్యాల మెరుగైన ఏర్పాట్లకు కృషి చేస్తూ అధ్వానంగా ఉన్న పాఠశాలను ఈ విధంగా తీర్చి దిద్దడంలో , ప్రధానోపాధ్యాయుల కృషి ఎంతోగానో ఉందని ఆ పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు మాట్లాడుకుంటున్నారు.




### నాణ్యమైన విద్యను అందించి పాఠశాలను తీర్చిదిద్దుతాం

**కోకల శాంతయ్య ( ప్రధానోపాధ్యాయుడు)**

నాణ్యమైన విద్యను అందించి కిష్టాపురం పాఠశాలను ఆదర్శంగా తీర్చి దిద్దుటకు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి తన వంతు కృషి చేస్తానని ప్రధానోపాధ్యాయుడు కోకల శాంతయ్య తెలిపారు. ప్రస్తుత సంవత్సరానికి గాను విద్యార్థులను పెంచామని, అదే విధంగా 9 వ తరగతి కూడా ఏర్పాటు చేశామని, వచ్చే విద్యా సంవత్సరం నుండి 10 తరగతి తీసుకు వచ్చి హైస్కూల్ చేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామం అన్ని గ్రామాలకు అనుకూలంగా ఉందని, ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ.

**వలిగొండ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో భాగంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆదివారం స్థానిక జామ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శాంతి ర్యాలీ నిర్వహించారు.జామా మజీద్ నుంచి రాజీవ్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో పట్టణ ముస్లిం సోదరులు పాల్గొని నారే తక్బీర్ అల్లాహు అక్బర్, నారే రిసాలత్ యా రసూలుల్లా, అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కార్మిక పండితులు మహమ్మద్ మస్తాన్ అలీ యాఖుబీ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ మానవాళికి శాంతి సందేశం ఇచ్చారని, ఇస్లాం అనేది శాంతి అని, ఆనాడు మహమ్మద్ ప్రవక్త బోధించారని స్పష్టం చేశారు. మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషామాట్లాడుతూ ఇస్లాం మతం కాదని శాంతి సందేశం అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు శాంతి ద్వారా మతాలకతీతంగా కలిసిమెలిసి జీవించాలని మహమ్మద్ ప్రవక్త సూత్రాలను ప్రతి పౌరులు పాటించాలని,ప్రవక్త చూపిన సన్మార్గంలో నడవాలని, ప్రపంచ మానవులకి మహమ్మద్ ప్రవక్త ఆదర్శం అని అన్నారు. యువత వారి అడుగుజాడల్లో ప్రయాణించాలని కోరారు. ఈరోజుల్లో మానవీయత విలువలు కనుమరు అవుతున్నాయని వాటిని రక్షి ంచుకోవాల్సిన బాధ్యత నేటి తరం పైనే ఉందన్నారు. మానవ విలువలను కాపాడి ప్రపంచశాంతికి తోడ్పాటు అందించే విధంగా అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ర్యాలీకి ముందు జామా మసీదులో జషన్ ఏ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రవక్త ఆదర్శ జీవిత విశేషాలపై ప్రవక్త చూపిన సన్మార్గాలపై జల్సా కార్యక్రమాన్ని మోలానా మహమ్మద్ మస్తాన్ అలీ యాఖుబి ఆధ్వర్యంలో వివరించడం జరిగింది. కార్యక్రమాన్ని మజీద్ ఇమామ్ రహమత్ రజా ప్రారంభ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు అబ్దుల్ సమ్మద్ ,ఎండి జిలాని ,ఎండి దాదా ఫక్రుద్దీన్ ,ఎండి ఖుర్షీద్, ఎండి సైదాని,ఎండి అఫ్రోజ్, ఎండి జానీ, మఖసుద్ ఖాన్, ఎండి గౌస్, యూత్ కమిటీ అధ్యక్షులు ఎండి ఫయాజ్, ఎండి ఆజం మహమూద్, అబ్బు షరీఫ్ ,జునెద్, షఫీ, ఆరిఫ్ ,బాబా తదితరులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు

**బీబీనగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

మండలంలోని వెంకిర్యాల పడమటి సోమారం గ్రామాలలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, నల్గొండ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా ఆర్మీ కళాశాల ప్రత్యేక శిబిరం కార్యక్రమాలు ఆరో రోజుకు చేరుకున్నాయి. కళాశాల హెల్త్ సూపర్వైజర్ బి. జ్యోతి పర్యవేక్షణలో రెండు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్య శిబిరానికి హాజరై వైద్య సేవలను పొందారు.అవసరమైన రోగులకు విటమిన్, ఐరన్ కాల్షియం మాత్రలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందించారు. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా చూసుకోవచ్చని నాటక రూపంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వీటితో పాటు గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు కూడా నిర్వహించారు.వైద్య శిబిరానికి రెండు గ్రామాల నుండి మంచి స్పందన లభించిందని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత తెలిపారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీమతి బి. జ్యోతి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎన్. పవని, డా. కె. శ్రీవంతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## రోడ్లు మరమ్మత్తు చేయాలని బిఆర్ఎస్ ధర్నా

### ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా! అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**



భువనగిరి పట్టణంలోని జగదేవ్పూర్ రోడ్డులో గుంతలు పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, ప్రమాదాలకు గురై చనిపోతున్న విషయం తెలిసిందే. గుంతలు పూడ్చి ప్రమాదాలను అరికట్టాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పిలుపు మేరకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతల రోడ్డులో ప్రయాణం చేస్తూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత నెల రోజుల నుండి ప్రమాదాలు జరిగి ముగ్గురు చనిపోవడం జరిగిందని అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, అధికారులు రోడ్ల మరమ్మత్తులు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. ప్రజల ప్రాణాలు గాలికి వదిలేయడమే ప్రజా పాలనా అని ఎద్దేవా చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తూ ఉంటే పోలీసులతో అరెస్టు చేయించడం న్యాయమేనా అని ప్రశ్నించారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో భయపడేది లేదని 4 రోజుల్లో పనులు మొదలు పెట్టాలని లేనియెడల మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కాజా అజీముద్దీన్, ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు, తాడూరు బిక్షపతి, తాడేం రాజశేఖర్, నాయకులు వెల్దుర్తి రఘునందన్, బర్రె రమేష్, ఇక్బాల్ చౌదరి, కాజం, ఇస్మాయిల్, ముజీబ్, కంచి మల్లయ్య, అతికం లక్ష్మీ ్మనారాయణ గౌడ్, ర్యాకల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, కృష్ణ, సుబ్బూరు రమేష్, కంకల కిష్టయ్య, రత్నం పురం పద్మ, సిరిపంగ సుభాష్, నాయిని శ్రీనివాస్, చాగంటి నరసింహ, కంచనపల్లి నర్సింగరావు, గుండబోయిన నరసింహ,గుర్రాల శ్రీశైలం, ముదిగొండ మహేష్, చెన్న గౌరీ శంకర్, పెంట నితీష్, సిల్వేరు మధు, పోల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఇంద్రమ్మ ఇండ్లకు ఇసుక సమస్య

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**

భువనగిరి మండలం చీమల కొండూర్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంద్రమ్మ ఇండ్లకు ఇసుక సమస్య వెంటాడుతోందని గాజుల నవీన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 26 ఇండ్లు నిర్మిస్తుండగా గ్రామ పరిధిలోని వాగులో ఇసుక ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, దీంతో ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి ఇసుక కొరత లేకుండా చూడాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**రామన్నపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**

రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న 1986 - 87 ఎస్. ఎస్ .సి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 39 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ యుగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి సంగతులను జ్ఞాపకం చేసుకుంటూ మాట్లాడుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకరికొకరు సహాయ సహకారాలు అందించడానికి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ వైఖరిని తిప్పికొట్టాలి

*జాజిరెడ్డిగూడం సెప్టెంబర్14:(ప్రభాత వార్త)*

సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 79వ వార్షికోత్సవం సందర్భంగా సిపిఎం అర్వపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవల సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులు అని రెడ్డి రామిరెడ్డి, జోగు వెంకులు, పగిడి మర్రి జాను, రింగు వీరమల్లు, గాలి హనుమయ్య ల స్మారక స్తూపాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూనైజాం నవాబ్ నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుండి విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు చారిత్రాత్మకమైన పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని అన్నారు.225 సంవత్సరాల పాటు హైదరాబాద్ సంస్థనన్ని నిజాం నవాబ్ పరిపాలన చేసినరాని అన్నారు.మీర్ ఉస్మాన్ ఖాన్ పాలనలో హైదరాబాద్ సంస్థనంలోని ప్రజలపైవేధింపులు,మహిళలను చిత్ర హింసలకు గురి చేశారాని అన్నారు.నైజాం నవాబ్ అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినరాని అన్నారు.ఉర్దూ భాషాను ప్రజలపై బలవంతంగా రుద్దలానే ప్రయత్నలకు వ్యతిరేకంగా పోరాడినరని అన్నారు.వెట్టిచాకిరీ తో ప్రజలను దోచుకునే వరని అన్నారు.రైతులు పండించిన పంటలను పన్నుల రూపంలో దోచుకునే వారని అన్నారు.భారత సైన్యాలు నిజాం రాజును లొంగదిసుకున్నారని, తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను హిందూ, ముస్లింల పోరాటంగా బీజేపీ చెప్తుందని అన్నారు. చరిత్రను వక్రీకరించి బీజేపీ పబ్బంగడుపుకోవాలని చూస్తుందని అన్నారు.ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలు గ్రామాల్లో సంఘం ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగినరాని అన్నారు.రైతుల పంటలకు కజేయాలనే నైజాం నవాబ్ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు విరోచతంగా పోరాడినరాని అన్నారు.దొడ్డి కొము రయ్య అమరత్వంతో హైదరాబాద్ సంస్థణంలో ప్రజలు సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసినరాని అన్నారు.తెలంగాణ రైతంగా సాయుధా పోరాటం 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిందని అన్నారు.4000 మంది ప్రాణాలు కోల్పోయినరాని అన్నారు.3000ల గ్రామాల్లో స్వయం పాలన ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. వెట్టిచ్చాకిరికి వ్యతిరేకంగా పోరాడినరని అన్నారు. వడ్డీ రేట్లు తగ్గించారాని, అడవులపై గిరిజనులకు పూర్తి హక్కులు వచ్చినాయని అన్నారు.రజాకార్ల ఆగడలను అడ్డుకునేందుకు ప్రజలు పోరాటాలలోకి వచ్చారని అన్నారు.తెలంగాణ సాయుదా పోరాటం వలన దేశ వ్యాప్తంగా ఉన్న అనేక సంస్థలను భారత ప్రభుత్వంలో విలీనం చేసినరాని అన్నారు. దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మార్గదర్శిగా తెలంగాణ రైతంగా సాయుధ ఉందని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఏనాడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాల్గొనలేదని అన్నారు.కానీ నేడు తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి ప్రజల ఐక్యతను విచ్చిన్నం చేయడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు.తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్షి ్మ, మట్టి పెళ్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, మండల కమిటీ సభ్యులు సిగ వెంకన్న, వెల్లంల అవిలయ్య, వజ్జా సైదులు, నిమ్మల గోటి అబ్బులు,వజ్జా వినయ్, కొప్పోజు సరోజ, దేవరకొండ యాదగిరి, కడియం కుమార్, గుడిపురి వెంకటేశ్వర్లు, తొట్ల లింగయ్య, కుసు సైదులు, సాయి రెడ్డి, విజయ్ రెడ్డి, విష్ణుమూర్తి, కొమ్ము విజయ్, చిన్న బోయిన వీరయ్య, సిగ శ్రీను, రవి, జమ్మలగుంట్ల కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.



---

# డీలు కుదిరినట్లేనా...

### అప్పుడు ఆక్రమం.. ఇప్పుడు సక్రమం
### పదవుల్లో కొనసాగడానికి క్లియర్

*భువనగిరి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్తఉమ్మడి*

నల్గొండ జిల్లా సహకార సంఘాల్లో పదవీకాల పొడగింపులు, విచారణల నిలిపివేత, రాజకీయ జోక్యాలు అన్నీ కలిసిపడి సహకార వ్యవస్థకు మరింత సంక్షోభం తెచ్చిపెడుతున్నాయి. రైతు ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థలు, ఇప్పుడు కొందరి వ్యక్తిగత ప్రయోజనాల బాట పట్టాయని ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. లేకపోతే విచారణ అనే ధోరణి ఉమ్మడి జిల్లాలో కొన్నిసొసైటీల్లో స్పష్టంగా కనిపిస్తోంది. పర్సన్ ఇన్ఛార్జి కమిటీలు పదవుల్లో కొనసాగడం వెనుక రాజకీయ ఆశ్రయం, ఉన్నతాధికారుల మోన సమ్మతి ఉందని ఆరోపణలు.ఆర్థిక అవకతవకలు బహిర్గతమయ్యినా, లైన్ క్లియర్ చేసుకున్న కమిటీలు మళ్లీపదవీకాలంపొడిగించుకోవడంలో సఫలీకృతం అయ్యారన్న ఆరోపణ లు లేకపోలేదు.

### నిధుల దోపిడీ బహిర్గతమవుతున్న గోల్‌మాల్..

కొన్ని సహకార సంఘాల్లో నిధుల గోల్ మాల్ వ్యవహారాలపై జిల్లా సహకార శాఖ అధికారులు జరిపిన విచారణలో నిధుల దోపిడీ బహిర్గతమైన విషయం తెలిసిందే. పెట్రోల్ బంకుల నిర్మాణాల్లో, ధాన్యం కొనుగోళ్ల లో వచ్చిన కమిషన్ డబ్బులను నిబంధనలకు విరుద్ధంగా వివిధ అభివృద్ధి పనుల పేరిట నిధులను దుర్వినియోగం చేశారని అధికారుల విచారణలో తేలినట్లు సమాచారం.సొసైటీ భవనాల మరమ్మత్తులు పేరుతో అసలుకన్నా రెట్టింపు బిల్లులు చూపించరన్న ఆరోపణలు కొన్ని సహకార సంఘాల్లో వ్యక్తం అయ్యాయి. ఈ నివేదికల ఆధారంగానే ప్రభుత్వం ఇటీవల పర్సన్ ఇంచార్జి కమిటీల పొడగింపులో ప్రామాణికంగా తీసుకున్నట్లు తెలిసింది.



### విచారణలకు రాజకీయ అడ్డుకట్ట.

.జిల్లా స్థాయి అధికారులు నిజాలు బయటపెట్టే ప్రయత్నం చేస్తే,నేతల ఒత్తిళ్లతో నివేదికలు కమిషనర్ కార్యాలయానికి చేరక ముందే ఆగిపోతున్నాయి. వాస్తవంగా సహకార సంఘాల్లో నిబంధన విరుద్ధంగా పాలన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కాకుండా నిధుల దుర్వినియోనికి పాల్పడ్డారన్న ఆరోపణలు ,ఫిర్యాదులు వస్తే వాటిపై జిల్లా సహకార శాఖ అధికారులు కొన్ని సొసైటీలో సహకార చట్టం సెక్షన్ 51 కింద ప్రత్యేక విచారణలకు ఆదేశించారు. వాస్తవంగా సెక్షన్ 51 కింద 60 రోజులు లోపు విచారణ నివేదికను అందించాల్సి ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఒక సొసైటీలో ఆరు మాసాల గడిచిపోతున్న నేటికీ విచారణ పేరుతోనే విచారణ అధికారి నానుచుతున్నారే తప్ప ఆ శాఖ ఉన్నతాధికారులకు విచారణ నివేదిక అందించకపోతుండటంతో అనేక అనుమానాలు ,ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి అంతటికి ప్రధాన కారణం ప్రతి ఆరు మాసాలకు ఒకసారి సహకార సంఘాల్లో జరిగిన ఆదాయ,వ్యయాల ఖర్చుల వివరాలతో పాటు సహకార నిబంధనలకు లోబడి పాలకవర్గాల సభ్యులు విధులు నిర్వహిస్తున్నారా లేరా అనే కోణంలో విచారణ జరిపి నివేదికలు ఇచ్చే అధికారులనే తిరిగి సెక్షన్ 51 కింద విచారణ జరపడానికి నియమించడమే. నాడు సక్రమేమనని ఆడిట్ నివేదికల రూపకంగా నివేదికలు ఇచ్చిన అధికారులే తిరిగి సొసైటీలో సెక్షన్ 51 కింద విచారణ చేసి అవకతవకలు జరిగాయని ఎలా నివేదికలు ఇస్తారని పలువురు రైతు సంఘాల మేధావులు అభిప్రాయపడుతున్నారు.

### ప్రత్యేక అధికారుల నియామకం వైపే మొగ్గు

...ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో పర్సన్ ఇంచార్జి కమిటీలో చోటు దక్కకుండా మిగిలిపోయిన 10 సహకార సంఘాల్లో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించే ఆలోచనలోనే ఉన్నట్లు తెలుస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహకార సంఘాలు ఉండగా వాటిలో 4 సహకార సంఘాల్లో ప్రత్యేక అధికారులను నియమించింది. అదే నల్లగొండ జిల్లా పరిధిలో 42 సహకార సంఘాలు ఉండగా వాటిలో 22 సహకార సంఘాలకు పర్సన్ ఇంచార్జి కమిటీలను కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో మరో 10 సహకార సంఘాల్లో ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా సహకార శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మిగిలిన 10 సహకార సంఘాల్లో తమనే పర్సన్ ఇంచార్జి కమిటీ పదవుల పొడగింపులోనే అవకాశం లభించేలా రాజకీయంగా ఒత్తిళ్లు తీసుకొచ్చి అనుకూలంగా ఆదేశాలు పొందేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అదే సూర్యాపేట జిల్లాలో 44 సహకార సంఘాలు ఉండగా వాటిలో 3 సహకార సంఘాల్లో పర్సన్ ఇంచార్జి కమిటీలను పొడిగిస్తూ జిల్లా సహకార శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల మరో సొసైటీలో ప్రత్యేక అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇది ఇలా ఉంటే వాస్తవంగా సెప్టెంబర్ 3 లోపు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో సుమారుగా 27 సహకార సంఘాల్లో ప్రత్యేక అధికారులనే నియమించాలని ఆయా జిల్లాల పరిధిలోని సహకార శాఖ అధికారులు రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కు నివేదికలు పంపించారు. జరిగిన నాటకీయ రాజకీయ పరిణామాలు నడుమ ఆ సంఖ్య సగానికి పడిపోయినట్లు తెలుస్తుంది.

### పారదర్శకమైన పాలన వైపే డిసిసిబి చైర్మన్ లక్ష్యం...

106 ఏళ్ల చరిత్ర కలిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. పార్టీల తారతమ్యం లేకుండా పాలకవర్గాల సమన్వయంతో ఎటువంటి ఆరోపణలకు తావివ్వకుండా సహకార చట్టం నిబంధనల కు లోబడి రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని శాశ్వత ప్రతిపాదిక మీద అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలను ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారు . అక్రమాలకు పాల్పడేవారు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా కొరడ జలపిస్తున్నారు. దీన్ని జీర్ణించుకోలేని కొన్ని సహకార సంఘాల చైర్మన్లు వక్ర బుద్ధిని ప్రదర్శిస్తూ జిల్లా చైర్మన్ పై రాజకీయ పరమైన ఒత్తిళ్లు తెస్తూ చేసిన తప్పుల నుంచి బయటపడేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇది ఇలా ఉంటే ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేస్తామని డిజిటల్, మార్కెటింగ్ సేవలను విస్తరిస్తామని ఇటీవల సాక్షాత్తు నాబార్డ్ చైర్మన్ కెవి షాజీ స్పష్టంగా ప్రకటించారు .ఇందులో భాగంగానే ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 36 సహకార సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సంస్థలుగా ఆప్ డేట్ చేశారు. దీనికి అంతటికి ప్రధాన కారణం డిసిసిబి చైర్మన్ చేస్తున్న కృషి ఫలితమే. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సహకార వ్యవస్థను గాడిలో పెట్టి రైతులకు నేరుగా లాభం చేకూర్చే ప్రయత్నం చేస్తున్నారు. నేడు ఉమ్మడి నల్లగొండ సహకార బ్యాంకు మూడు వేల కోట్ల టర్నోవర్ తో కొనసాగుతుంది.

### రైతు సంఘాల సభ్యుల నుంచి నుంచి తీవ్ర విమర్శలు

..రైతు ప్రయోజనాల నిమిత్తం పాలకవర్గాల సభ్యులు తీర్మానం చేసి వివిధ అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉండగా కొన్ని సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు వారిలో ఒకరిని గుత్తేదారుల నియమించుకుంటూ సహకార బైలా నిబంధనలను తుంగలో తొక్కుతున్నారన్న ఆరోపణ లేకపోలేదు. జరగని పనులు చేసినట్లు కాగితాల్లో కనికట్టు లెక్కలు సృష్టిస్తున్న సహకార సంఘాల అక్రమాల గుట్టును తీగ లాగేందుకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని సహకార శాఖ అధికారులు తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. ముక్కు ముఖం తెలియని షాపుల పేరు మీద ప్రింటింగ్ ప్రెస్ లోనే తప్పుడు బిల్లులు సృష్టించిన నిదుల డ్రాకు సిద్ధం కావడమే కాకుండా పాలకవర్గ పదవీకాలం ముగియకముందే రెండు మాసాల వెనక తేదీలు, ముద్రలు వేసిన వ్యవహారాల సాక్షాత్తు రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కే ఫిర్యాదులు వెళ్లిన సంఘటనలు సైతం లేకపోలేదు. దీనిపై లోతైన విచారణను కొనసాగించేందుకు ఆ శాఖ రాష్ట్రస్థాయి అధికారులు సమాయత్తం అవుతుండడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

సహకార వ్యవస్థ భవిష్యత్తు ప్రశ్నార్థకమే నా..!నిష్పక్షపాత విచారణలు జరగకపోతే సహకార వ్యవస్థ రైతు కోసం కాకుండా రాజకీయ వర్గాల కోసం పనిచేసే యంత్రంగా మారిపోతుంది.అప్పుడు ఆక్రమం, ఇప్పుడు సక్రమం అన్న నినాదం వాస్తవానికి రైతు ప్రయోజనాలకన్నా పదవుల కొనసాగింపుకే మారిందన్న విమర్శలు కాస్త కఠినంగానే వినిపిస్తున్నాయి.

## 16 నుండి ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలు నిరవధిక బంద్

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త) :*



ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గత సంవత్సర కాలంగా చేస్తున్న ఆర్టిఎఫ్ పోరాటాన్ని స్పూర్తిగా తీసుకోవాలని నిర్ణయిం చినట్లుమహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. వాస్తవానికి తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాల సంఘం ఈనెల 16 నుండి బంద్ నిర్ణయించామని ఆదివారం జరిగిన మీటింగ్లో రేపటి నుంచి బంద్ అనేది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇనిస్టిట్యూషన్స్ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. నేడు డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలందరూ కళాశాల స్టాఫ్, విద్యార్థులకు బంద్ పరిస్థితి, ప్రభుత్వ విధానాల పట్ల నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ రాక కళాశాలలు పడుతున్న అవస్థల గురించి అవగాహన కల్పించి, నల్ల బ్యాడ్జిలు ధరించి బ్లాక్ డే గా ప్రకటించినట్లు తెలియజేశారు.

## ఆన్లైన్ మోసాల అట్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అనిల్ కుమార్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్**

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త) :*

భువనగిరి మండలం గౌస్ నగర్ గ్రామానికి చెందిన పాక భాను ప్రసాద్ తండ్రి శంకరయ్య మొబైల్ ఫోన్ ఇన్స్టాగ్రామ్ రీల్స్ చూస్తుండగా శుక్రవారం తనకి ఇన్స్టాగ్రామ్ ఐఅనే అకౌంటు లో అమ్మకానికి గేదెలు అని మొబైల్ నెంబర్ 9057487312 ఉండగా, ఫోన్ చేయడంతో అతను ఒక్క గేదె 65 వేలు అని చెప్పగా అతని మాటలు నమ్మి రెండు గేదెలు కావాలి అని చెప్పగా, అతను లక్ష ఇరవై వేలు ఫోన్ పే చేస్తే మీరు ఉన్న అడ్రసు కి గేదెలు పంపిస్తామని చెప్పడంతో ఫోన్ పే నుండి వారికి వివిధ ట్రాన్సాక్షన్ ద్వారా లక్ష 17వేల 749 చెల్లించగా మిగిలిన డబ్బులు పంపిస్తేనే గేదెలు వస్తాయని చెప్పడంతో అనుమానం వచ్చిన బాధితుడు 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయగా టై ప్ని: 33709250042040 తో భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు గ్రహీత మేధా ఉన్నత పాఠశాల టీచర్ జి.భవాని

*సెప్టెంబర్14 కాజీపేట్ మండల్(ప్రభాత వార్త)*



హడుప్సా (హనమకొండ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్) వాగ్దేవి పీజీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించింది. ఈ సందర్భంగా జి.భవాని టీచర్ కాజీపేట రహమత్ నగర్లోని మేధా ఉన్నత పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు,నెహ్రూ నాయక్ మండల విద్యాధికారి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మేధా కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్,వి.మధుకర్ రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో,ప్రొఫెసర్ కె.విజయ డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ,కేయూ,వర్ధమాన్ జనార్దన్ చీఫ్ అడ్వైజర్ హడుప్సా తక్కళ్లపల్లి. బుచ్చిబాబు,అధ్యక్షుడు హడుప్సా,దామెరుప్పుల శంకర్ కోశాధికారి హడుప్సా,మాడుగుల సంతోష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సలహాదారులు,ఉపాధ్యక్షులు,సంయుక్త కార్యదర్శులు,కన్వీనర్లు,కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## సైదులు ముదిరాజ్ కు ప్రశంసపత్రాన్ని అందజేసిన మంత్రి కిషన్ రెడ్డి



*మిర్యాలగూడ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో జూన్ 20న ఎల్బీ స్టేడియంలో సుమారు 50 వేల మంది యోగా సాధకులు పాల్గొని భవ్యంగా యోగా ఉత్సవం నిర్వహించిన విషయం తెలిసిందే. ఆదివారం హైదరాబాద్ లో తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ ద్వారా జరిగిన అభినందనమహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా యోగా చైర్మన్గా వ్యవహరిస్తున్న కోల సైదులుముదిరాజ్ కు సన్మానించి ప్రశంస పత్రాన్ని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అందజేశారు. యోగా ద్వారా సమాజానికి ఆరోగ్యాన్ని, సంతోషాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయమని సైదులు ముదిరాజ్ పేర్కొన్నారు. యోగా సాధకులు, యోగా టీచర్లు, నిర్వాహకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కోల సైదులు ముదిరాజును పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## 17న హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ

*మిర్యాలగూడ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*



హిందూ ఉత్సవ సమితి మిర్యాలగూడ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో జరిగే దసరా ఉత్సవాలు గత 27 ఏండ్ల నుండి దిగ్విజయంగా నిర్వహించుకొని ప్రజల, పెద్దల ఆశీస్సులతో వచ్చే 28వ సంవత్సరాల సంబరానికి ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ను హిందూ ఉత్సవ సమితి మిర్యాలగూడ శాఖ తరపున కలిసి ఆహ్వానించారు. ఈ నెల 17న ఉదయం ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో జరిగే ప్రత్యేక పూజలో అక్టోబర్ 2న జరిగే దసరా ఉత్సవాలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్ష, కార్యదర్శులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరి శ్యామ్, దేశిడి శేఖర్ రెడ్డి, బండారు ప్రసాద్, గోదాల జానకిరామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి,పొరెడ్డి శ్రీను, చిల్లంచర్ల అభి, గుండ్లపల్లి శ్రీకాంత్, అజయ్, భాషిపాక శంకర్, పృథ్వీలు పాల్గొన్నారు.

## కరాటే లో పసుపు రంగు బెల్టులు సాధించిన మేధా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు

*సెప్టెంబర్14 కాజీపేట్ మండల్(ప్రభాత వార్త)*

కాజీపేట రహమత్ నగర్ మేధా కాన్సెప్ట్ స్కూల్ లో కియో జపాన్ షటోకాన్ కరాటే అ సోసియేషన్ విద్యార్థులు12 మంది బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో పస వుపు రంగు బెల్ట్ లు సాధించారు. ఈ సందర్భంగా మేధా కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్,వి.మధుకర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. కరాటే కోచ్ సీనియర్ మాస్టర్,ఐ.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పసుపు బెల్ట్ సంపాదించడానికి అంచనా వేసిన సమయం దాదాపు!!మూడు నుండి ఆరు నెల!!లప్రత్యేక శిక్షణ. అయితే, మీరు పసుపు బెల్ట్ సంపాదించడానికి ఎంత సమయం పడుతుంది అనేది శిక్షణ సమయం, మీ వైఖరి, నైపుణ్య అభివృద్ధి, మీ సెన్సై మరియు మీ డోజో వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్, టి.విశ్వనాథ్, ఎండి.అన్వర్, మాతంగి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యేలు రాక

*మోతె, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*




కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మండలంలోని సిరికొండ గ్రామం లో సోమవారం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఉప్పుల మల్సూర్ కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలవనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు .వారు మాట్లాడుతూ, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు ,గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే రాజయ్య దిష్టిబొమ్మ దహనం

*ధర్మసాగర్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)*



స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య శనివారం లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం డాక్టర్ రాజయ్య దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాల్లో నాయకులు హుందాతనంగా ప్రవర్తించాలని విమర్శలు చేయాలి కానీ అర్థవంతమైన విమర్శలు చేయాలని వ్యక్తిగత దూషణకు దిగడం సిగ్గుచేటని 20 సంవత్సరాల ఎమ్మెల్యే అనుభవం కలిగిన రాజయ్య అసహనంతో మాట్లాడడం ఆయనకు రాజకీయ భవిష్యత్తు లేదనే విషయాన్నీ స్పష్టంగా నిర్ధారిస్తుందని రాజయ్యకు ప్రజల్లో మద్దతు లేకపోవడంతో తట్టుకోలేక అసహనానికి గురై ఇద్దరు అనుచరులతో కలిసి పత్రికా సమావేశాలు నిర్వహిస్తూ ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని నియోజకవర్గంలో కడియం శ్రీహరి చేసే అభివృద్ధిని తట్టుకోలేక దుర్భాషలాడుతున్నాడని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామని రాజయ్య వెంటనే కడియం శ్రీహరికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో మండలంలో ఆయనను ఎక్కడ తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. రాజయ్య ఉప ఎన్నిక వస్తుందని అనుకుంటున్నాడని ఒకవేళ వచ్చిన దానిని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా ఏకమై సిద్ధంగా ఉన్నామని డాక్టర్ రాజయ్య బి ఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కదని ఎద్దేవా చేశారు. రాజయ్య భాష మార్చుకుంటే రాజకీయంగా ఎదుగుతాడని రాజకీయాలు హుందాతరంగా చేయాలని బూతులు మాట్లాడడం తగదని ప్రజలలో ఉంటూ ప్రజలతో సేవ చేస్తూ ముందుకెళ్లాలి తాను చేసిన తప్పులను సరిదిద్దుకొని నడుచుకోవాలని సమాజం గమనిస్తుందని జయాపజయాలు వారే నిర్ణయిస్తారని ఇప్పటికైనా మంచి వాతావరణంలో రాజకీయాలు సాగించాలని అన్నారు. తదనంతరం ర్యాలీగా ధర్మసాగర్ పోలీస్ స్టేషన్లో కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వక ఫిర్యాదును ఎస్సై కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్ పెసరు రమేష్ తోట నాగరాజు ఎన్ ఆర్ ఐ రామ్ రెడ్డి కూనూరు రాజు మంద ఆరోగ్యం మాచర్ల ఏలియా రావుల వెంకట్ రెడ్డి ఏ ఎం సి డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్ రాజు యాదగిరి పాష మహిళా నాయకురాళ్ళు యామిని అనురాధ ఠాగూర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.